# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 31, డిసెంబర్ 2025 16 పేజీలు




2 లో..

## గ్రామాల అభివృద్ధి సర్పంచ్ అదే బాధ్యత

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:
గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే పూర్తి బాధ్యత అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరులక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో దేవిశ్రీ గార్డెన్స్ లో జగిత్యాల జిల్లా గౌడ



2 లో..

## వేములవాడలో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

- వేకువజామునుంచే ఆలయానికి పోటెత్తిన భక్తులు
- ఉత్తరం ద్వారా భక్తులకు స్వామివారి దర్శనం
- ప్రత్యేక పూజలు చేసిన అర్చకులు

**వేములవాడ, ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి, భీమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం అత్యంత వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు జరిగాయి. ప్రధానంగా ఆలయంలో ఉదయం 3గంటల నుంచి 5గంటల వరకు మంగళవాయిద్యాలు, సుప్రభాతం, ఆలయ శుద్ధి, అనంతరం ప్రాతఃకాల పూజ, ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను అర్చకులు ఏకాంతంగా జరిపారు. రంగు రంగుల విద్యుత్ దీపాలు పుష్పాలంకరణతో భీమన్న ఆలయం దేదీప్యమానంగా ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోతూ





2 లో..

## ఆ మంతనాల మర్మమేమిటో...?

కరీంనగర్,ప్రభాతవార్త:

ఉప్పు,నిప్పు ఎప్పటికీ కలవవు ఒకప్పటి మాట కానీ ప్రస్తుతం ఉప్పు నిప్పు కలిసి ఉండే కాలం వచ్చిందేమో అనిపించేలా రాష్ట్ర రాజధానిలో జరిగిన రహస్య మీటింగ్ అద్దం పడుతున్నట్లు సమాచారం.. అందాదా డిసెంబర్ 23, 24 తేదీలలో రహస్య సమావేశం జరిగినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు తెలుస్తుంది... రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నాను అని అనుకునే ఒక ప్రముఖుడు,రాజకీయాల్లో కింగ్ పిన్స్ అనుకునే ఇద్దరు ముఖ్య నాయకులు, ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న మరో చోటా నాయకుడు కలిసి నిర్వహించిన సమావేశం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించబోతుందా అంటే కాలమే సమాధానం చెప్పాలి..రాబోయే

## లక్ష్మీ జేబులోకే..





2 లో..

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త :** కరీంనగర్ కార్పొరేషన్ రెవెన్యూ విభాగం లీలలు చూస్తుంటే వాడుకున్న వాళ్ళకి వాడుకున్నంత, తీసుకున్నవాళ్ళకి తీసుకునంత అన్న చందంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి విజయం సాధించాలని అధికారులు సూచిస్తుంటే, కార్పొరేషన్ కి వచ్చే లక్ష్మిని వారి విజయానికి వాడుకుంటున్న ఘటనలు కోకొల్లలు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి..

### కేవలం రూ.116:

నగరం నడిబొడ్డున ఉన్న ఒక కమర్షియల్ భవనానికి ముందుభాగం నుంచి ఒకలా,వెనకవైపు ఒకలా టాక్స్ లు విధించడం నగర కార్పొరేషన్ అధికారులకు మాత్రమే సాధ్యం అవుతుందనే చెప్పుకోవచ్చు.ముందువైపు ఉన్న భాగానికి దాదాపు లక్ష రూపాయలు టాక్స్ వేసిన అధికారులు అదే భవనానికి వెనుక వైపు మరో నెంబర్ వేసి 116 రూపాయలు మాత్రమే వేయటంలో ఉన్న ఆంతర్యం ఏమిటో వారే చెప్పాలి.మున్సిపల్ రికార్డుల ప్రకారం టాక్స్ రివైజ్ ఏప్రిల్ 2025లో జరిగినట్లు సమాచారం..మొదటి ఆరు నెలలకు కట్టిన టాక్స్ 50,000 అయితే మరి తర్వాత ఆరు నెలలకు కట్టాల్సింది 12 వేల రూపాయలు ఎలా వస్తుందో అధికారులకే తెలియాలి అనే గుసగుసలు వినిపిస్తున్నాయి... సదరు భవన యజమానిపై చూపిన దయకు విలువ మూడు లక్షల రూపాయలు అనేది వినికిడి.. అయితే ఈ లక్ష్మి ఏ ఖజానాకి చేరుకుందో ఉన్నతాధికారులకు అధికారులకు తెలియదా...? లేదా తెలిస్తే వారికి పాత్ర ఎంతవరకు ఉంది అనే విషయంలో దర్యాప్తు జరగాల్సి ఉందని వార్తలు వినిపిస్తున్నాయి.రెవెన్యూ విభాగం లీలలు పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగిన చందంగా ఉంటుంది అనేది కాదనలేని నమ్మశక్యం కానటువంటి నిజం అనటంలో ఏమాత్రం సందేహం లేదనే చెప్పుకోవచ్చు..

### గోదాము ఎక్కడ ఆజాము....?

అసలు వాణిజ్యం నిర్వహించడానికి సరిపడ స్థలం దొరకడం లేదంటూ, అడ్డగోలుగా కిరాయిలు పెంచి, లాభపడుతున్న భవన యజమానులు, ఇంటి పన్ను విషయంలో మాత్రం ఎలా ఎగ్గొట్టాలో కొత్త కొత్త పద్ధతులు తెరలేపుతున్నట్లు సమాచారం.. ఇలా ట్యాక్స్ తక్కువ కడుతూ ప్రభుత్వ ఖజానాకు చిల్లు పెడుతున్నారు.. జిల్లాలో పేరుపొందిన ఓ నాయకుని కుటుంబానికి సంబంధించిన సదరు వాణిజ్య భవన విషయం అధికారులను

**ఆదర్శ గ్రామంలో 3 గుంటలు...?**

**రెవెన్యూ లీలలు పార్ట్ I**

## లక్ష్మీ జేబులోకే

**(మొదటి పేజీ తరువాయి..)**

కనుక్కుందామంటే అందుబాటులోకి రావడం లేదు. ఇంటి పన్ను తక్కువ వచ్చే విధంగా ఆ ప్రాంత రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు అధికారులను మచ్చిక చేసుకుని వాణిజ్య సముదాయాలను గోదాములుగా, ఖాళీ షెడ్లుగా చూపిస్తున్నారని సాటి ఉద్యోగులే గుసగుసలాడటం గమనార్హం.

**ఎందుకంత ప్రేమంట....?**

కార్పొరేషన్ పరిధిలోని ఓ గ్రామంలో దాదాపు 100శాతం పన్నులు వసూలు చేసిన సదరు అధికారి అక్కడ ఎలా,ఎంత వసూలు చేసినారు రెవెన్యూలో అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం అనే చర్చ కొనసాగుతుంది...విచిత్రం ఏంటంటే సదరు అధికారి ఆదర్శ గ్రామంలో మూడు గుంటల భూమి గ్రామపంచాయతీ పక్కనే ఈ మధ్యనే కొనుగోలు చేసినట్లు ఆరోపణలు లేకపోలేదు.ఎవరైతే నాకేంటి, పైసలు లేకపోతే ఫైలు కదలదు అని చెప్పడం, పైస్థాయి అధికారులకు ఆ విషయాలు తెలియకపోవటం ఏమిటనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి,కనీస ఉద్యోగ ధర్మం అనుకొని బిల్డింగ్ నిర్మాణాల కొలతల మేరకు పన్నులు వసూలు చేసి ప్రభుత్వ,కార్పొరేషన్ ఖజానాకు గండి పడకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పులి సంచారంపై కేంద్ర సహాయ మంత్రి ఆరా

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



కరీంనగర్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో పులి సంచరించిన తీరుపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరా తీశారు. ఈ విషయమై జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణితో ఫోన్లో మాట్లాడి రైతులు, స్థానికులు భయపడ కుండా ఉండేందుకు అవసరమైన చర్యల్ని చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. అయితే అక్కడి ప్రాంతంలోకి వెళ్లిన అటవీశాఖ అధికారులు పులి కాలి ముద్రలు ఉన్నట్లు ధ్రువీకరించారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని అటవీ ప్రాంతం నుంచి పులి ఇక్కడికి వచ్చిందని .. మగ పులిగా భావిస్తున్నామని అధికారులు తెలిపారు. అయితే కరీంనగర్ జిల్లాలో ఎక్కువగా అటవీ ప్రాంతం లేకపోవడంతో అది పెద్దపల్లి జిల్లాకు వెళ్ళి ఉంటుందనే అనుమానాన్ని అధికారులు వ్యక్తం చేశారు. పులి సంచారం విషయమై స్థానిక ప్రజలు,కొందరు రైతులు సంఘటన విషయాన్ని మంత్రి దృష్టికి తేవడంతో ఫోన్ లో మాట్లాడి అధైర్య పడొద్దని చెప్పారు.

# ఆ మంతనాల మర్మమేమిటో...?

**కరీంనగర్,ప్రభాతవార్త:**

ఉప్పు,నిప్పు ఎప్పటికీ కలవవు ఒకప్పటి మాట కానీ ప్రస్తుతం ఉప్పు నిప్పు కలిసి ఉండే కాలం వచ్చిందేమో అనిపించేలా రాష్ట్ర రాజధానిలో జరిగిన రహస్య మీటింగ్ అద్దం పడుతున్నట్లు సమాచారం.. అందాదా డిసెంబర్ 23, 24 తేదీలలో రహస్య సమావేశం జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు తెలుస్తుంది... రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నాను అని అనుకునే ఒక ప్రముఖుడు,రాజకీయాల్లో కింగ్ పిన్స్ అనుకునే ఇద్దరు ముఖ్య నాయకులు, ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న మరో చోటా నాయకుడు కలిసి నిర్వహించిన సమావేశం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించబోతుందా అంటే కాలమే సమాధానం చెప్పాలి..రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే తపనలో ఒకరు, గెలిస్తే జిల్లాపై వారి పట్టు కోల్పోతామేమో అనే ఉద్దేశ్యంతో ఆ నలుగురు ప్రజాప్రతినిధులు కలిసి నిర్వహించిన ఆ రహస్య సమావేశం కథా కమీషు ఏంటో సదరు నాయకులు తెలపాల్సి ఉంటుంది...అయితే పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగిన చందాన జరిగిన ఆ సమావేశంలో ఏం చర్చ జరిగి ఉంటుందనే విషయం మాత్రం రాబోయే ఎన్నికల్లో బయటపడే అవకాశం ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి..

# ఉత్తరద్వారం ద్వారా పర్ణశాల రామయ్య దర్శనం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త**



దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారు మంగళవారం ఉదయం దర్శనమిచ్చారు శ్రీ వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ ఆరాధన తరువాత రెండు గంటలకు మూలవరులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ దంపతులు సమర్పించిన పట్టు వస్త్రాలతో స్వామివారికి అలంకరణ సేవా కాలం 15వ పాసుర విన్నపం ఆరగింపు తదితర కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం ఉదయం ఐదు గంటలకు ఉత్తర ద్వారంలో అలంకరించిన స్టేజిపై స్వామి వారిని కూర్చుండబెట్టారు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కోసం అనేకమంది భక్తులు పర్ణశాల దేవాలయానికి చేరుకొని ఉత్తర ద్వారంలో దర్శనమిస్తున్న స్వామి వారిని దర్శించుకున్నారు జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నినాదాలతో ఆ ప్రాంతం మారు మ్రోగింది తదుపరి తీర్థ ప్రసాద వినియోగం తిరువీధి సేవను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్ సిఐ వెంకటప్పయ్య పలువురు రెవెన్యూ అధికారులు పంచాయతీరాజ్ అధికారులు ఇరిగేషన్ అధికారులు దేవాలయ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## జర్మన్ భాష శిక్షణ, ఉద్యోగం కోసం నర్సులు దరఖాస్తులు చేసుకోవాలి

**ఖమ్మం డిసెంబర్ 30, ప్రభాత వార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక, ఉపాధి, శిక్షణ కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ఆధ్వర్యంలో అర్హత కలిగిన నర్సులకు ఉచితంగా జర్మన్ భాష శిక్షణ అందించి, జర్మనీలో పేరొందిన ఆసుపత్రుల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించుట కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జర్మన్ భాషా శిక్షణ, ఎన్రోల్మెంట్ ప్రోగ్రాం కోసం దరఖాస్తు చేసుకోవాలని, బిఎస్సి లేదా జిఎన్ఎమ్ కోర్సు చేసి ఉండి 22 నుండి 38 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉన్నవారు, కనీసం ఒక సంవత్సరం క్లినికల్ పనిచేసిన అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## గ్రామాల అభివృద్ధి సర్పంచ్ అదే బాధ్యత

**(మొదటి పేజీ తరువాయి..)**

సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన గౌడ కుల బాంధవులు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ గారు,జిల్లా గౌడ సంఘం సభ్యులు,ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**(మొదటి పేజీ తరువాయి..)**

కళకళలాడింది. పవిత్ర పర్వదినం కావడంతో భక్తులు తమ ఇష్టదైవమైన వేములవాడ భీమేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వేకువజాము నుంచే ఆలయం బాట పట్టారు. మంగళవాయిద్యాల మధ్య తెరుచుకున్న ఉత్తర ద్వారం నుంచి దర్శనం కోసం భక్తజనం బారులు తీరారు. ఆలయ ప్రధాన ద్వారం ముందు ముక్కోటి ఏకాదశి ప్రవచనాలను భక్తులకు పట్టణ ప్రజలకు వినిపించారు. అనంతరం ఉత్సవాలు ఆలయంలోకి చేరుకున్నాయి. స్వామివారు ఆలయంలోకి చేరుకోగానే భక్తులకు దర్శనాలను అనుమతించారు. ఏకాదశి సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో రమాదేవి, పట్టణ సిఐ వీరప్రసాద్, ప్రముఖులు, భక్తులు స్వామివారిని దర్శించుకొని తరించారు.

## కొండెక్కిన కోడి..!

**ముత్తారం, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో కోడి కొండెక్కింది. కోడి మాంసం, గుడ్డు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. దీనికి తోడు నిత్యవసర సరకులు, కూరగాయలు ధరలకు రెక్కలొచ్చాయి. వంటింట్లో కుంపటి పెట్టాలంటేనే దడుసుకునే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం మార్కెట్లో కిలో చికెన్ 280 నుంచి రూ.300 వరకు పలుకుతుంది. ఇక గుడ్డు ధర ఏకంగా రూ.8 నుంచి రూ.8.30లకు చేరింది. కేవలం వారంలోనే కిలో చికెన్పై 50 రూపాయలు పెరిగింది. కార్తీకమాసం ముగిసినప్పటి నుంచి చికెన్ ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇలా క్రమంగా వారం వారం కిలో చికెన్పై 10 నుంచి 20 రూపాయల వరకు పెరుగుదల కనిపిస్తుంది. ప్రస్తుతం కేజీ స్కిన్ చికెన్ రూ.260 కాగా, స్కిన్ లెస్ చికెన్ కేజీ రూ.280 నుండి 300వరకు పలుకుతుంది. మాంసం ప్రియులు అధిక ధరలు చెల్లించి చికెన్ ముక్క కొనలేక గుటకలు వేస్తున్నారు. రేపు డిసెంబర్ 31, వచ్చే నెలలో సంక్రాంతి ఉండటంతో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు. మరోవైపు గుడ్ల ధరలు కూడా పెరగడంతో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు సైతం అందించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఒక్కో గుడ్డుకు కేవలం రూ.6 మాత్రమే చెల్లిస్తోంది. కానీ మార్కెట్లో హోల్సేల్ ధర రూ.7.50 ఉంది. రిటైల్ ధర రూ.10 పలుకుతోంది. ఈ క్రమంలో విద్యార్థులకు వారానికి మూడు సార్లు అందించాల్సిన గుడ్లను రెండు సార్లు మాత్రమే అందిస్తున్నారు.ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు ఇలా...గత కొద్దిరోజులుగా కోడిగుడ్లు, చికెన్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దీనికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. కార్తీక మాసం ముగియడం, వరుస పండుగలు రావడంతో చికెన్కి ఒక్కసారిగా గిరాకీ పెరిగింది. డిమాండ్కు తగ్గట్టుగా పౌల్ట్రీ ఉత్పత్తి లేకపోవడంతో సరఫరా దెబ్బతిని ధరలు పెరిగినట్లు చెబుతున్నారు. మొత్తం వచ్చే పండగ నెలలోనూ చికెన్ రేట్లు కిలో రూ.350 నుంచి రూ.400 వరకు పలికే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఫౌల్ట్రీ నిర్వహణలో దానా రేటు అధికంగా పెరగడంతో కొంత మంది వ్యాపారులు ఫ్రౌల్ట్రీలను నిర్వహించకపోవడంతో ధరలు పెరిగినట్లు మరో కారణంగా చెప్పవచ్చు.

# జీవో నెంబర్ 252లో సవరణలు చేయండి

## -టీయుడబ్ల్యూజె ప్రతినిధుల బృందం విజ్ఞప్తి

## -మంత్రి పొంగులేటికి వినతి



పెద్దపల్లి, ప్రభాతవార్త:

జీవో నెంబర్ 252లో సవరణలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం 252 జీవోను జారీ చేసిందని, అయితే ఇందులో సవరణలు చేపట్టాలని కోరుతూ మంగళవారం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి చర్చించి, వినతి అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవోలో లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్‌లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవోలో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవో లో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ క్లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడిరగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు. వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మద్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు. జీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.




# ప్రాణాలు తీసిన ఇసుక అక్రమ రవాణా

మరిమడ్ల అటవీ ప్రాంతంలో మానాల యువకుడి మృతి

ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్ క్రింద పడి మృత్యువాత

అటవీ అధికారులు వెంబడిస్తున్నారనే భయంతో జరిగిన ప్రమాదం

## -చింతమణి తండాలో విషాదం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:





ఇసుక అక్రమ రవాణా యువకుడి నిండు ప్రాణాన్ని బలిగొన్నది. అటవీ ప్రాంతం ఇసుకను తరలిస్తుండగా అటవీ శాఖాధికారులు వెంబడి ఇస్తున్నారనే భయంతో ఇసుక ట్రాక్టర్ మితిమిరిన వేగంగా నడపడంతో ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుండి క్రింద పడి యువకుడి మృతిచెందిన ఘటన సోమవారం మండలంలోని మరిమడ్ల గ్రామ అటవీ ప్రాంతంలో నడిరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి మండలం మానాల గ్రామ పంచాయతీ పరిధిలోని చింతమణి తండకు చెందిన గుగులోతు గంగాధర్ (22) అనే యువకుడు మృతిచెందాడు. ఉపాధి నిమిత్తం గల్ఫ్!! దేశం వెళ్లిన గంగాధర్‌కు అక్కడ కూడా ఉపాధి కూడా లభించకపోవడంతో ఏడాది క్రితం ఇంటికి వచ్చి చిన్న చిన్న కూలీ పనులు చేసుకుంటూ తండ్రి సుకునకు చేదోడు వాదోడుగా నిలిచాడు. ఈక్రమంలో దేగావత్ తండాకు చెందిన దేవగాత్ వినోద్ అనే యాజమాని ట్రాక్టర్‌పై ఇసుక తీసుకువచ్చేందుకు కూలీగా వెళ్లాడు. మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాల సమీపంలోని అటవీ ప్రాంతం నుండి ఒరెలో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. దీంతో వారికి మాముళ్లు ముట్ట జెప్పి ఇసుకను తోడుకుని గ్రామానికి వెళ్లారు. తిరిగి అదే ప్రాంతం నుండి మరో మారు ఇసుకను తరలించేందుకు రాగా మళ్లీ అటవీ శాఖ అధికారులు సమాచారం మేరకు ఇసుకను నింపుకుని ట్రాక్టర్‌పై అతివేగంగా వెళ్లారు. అయితే గంగాధర్ ట్రాక్టర్ ఇంజన్ ట్రాలీ మధ్యలో నిలబడడంతో ప్రమాదవశాత్తు క్రింద పడగా ట్రాలీ టైర్లు అతనిపై నుండి వెళ్లాయి. తీవ్ర గాయాలైన గంగాధర్‌ను అదే ఇసుక ట్రాక్టర్‌లో వేసుకుని గ్రామానికి తీసుకువెళ్లే లోపే మృతిచెందాడు. అటవీ శాఖ అధికారుల భయంతోనే తన కుమారిని మృతికి కారణామైందని కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు అరోపిస్తున్నారు. మైనరైన ట్రాక్టర్ డ్రైవర్ చరణ్ కు డ్రైవింగ్ తెలవకపోవడంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకుందని మృతుని తండ్రి సుఖన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

## -భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త;



వేములవాడ అనుబంధ దేవాలయమైన కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంతో పాటు మల్కాపేట రామాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.మామిడిపల్లి లో ఆలయ అధికారులు, అర్చకులు తిరునహరి కృష్ణ, లక్ష్మణాచారి, రంగనాయకుల శ్రీనివాసులు ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని పల్లకి సేవపై ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ప్రత్యేక మండపంలో ఉంచారు.ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ఉదయాన్నే ఆలయాలకు తరలివచ్చి ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ పవిత్ర,ఆలయ జూనియర్ అసిస్టెంట్ దేవయ్య, సిబ్బంది, భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్‌కు ఎడ్ల నామినేషన్ దాఖలు

గోదావరిఖని, ప్రభాత వార్త:

జనవరి 30 న జరగనున్న తెలంగాణా బార్ కౌన్సిల్ ఎన్నికలకు విలేజ్ రామగుండం కు చెందిన గోదావరిఖని బార్ అసోసియేషన్ సభ్యులు ,హై కోర్ట్ న్యాయవాది ఎడ్ల రవికుమార్ మంగళవారం తన నామినేషన్ దాఖలు చేశారు.ఈ మేరకు తన నామినేషన్ ను తెలంగాణ బార్ కౌన్సిల్ కార్యదర్శి వి.నాగలక్ష్మి కి తన నామినేషన్ తన మద్దతు దారులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. రానున్న ఎన్నికల్లో న్యాయవాదులంతా నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఎడ్ల రవికుమార్ హై కోర్ట్ ఏజీపీ గా,కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యునిగా పనిచేసారు.

# పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వినతి

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం రాజపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ పుల్లెల భాగ్య లక్ష్మి కొమురయ్య అన్నారు. ఇంటి పన్ను, ఇతరత్రా పన్నుల రూపంలో వచ్చిన నిధులను వ్యక్తిగత అవసరాలకు వాడుకొని దుర్వినియోగం చేశారని, దీనిపై విచారణ జరిపి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం డిపిఓ వీర బుచ్చయ్యకు ఉపసర్పంచ్ కలవేణ శ్రీకాంత్‌తో కలిసి ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీకి పన్నుల రూపంలో వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలో జమా చేయకుండా వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకున్నాడని, అలాగే గ్రామ సభలో వసూలు చేసిన పన్నుల గూర్చి అడిగితే దాట వేస్తూ పెండిరగ్ బిల్లులు 8 లక్షల రూపాయలు ఉన్నట్లు చూపించాడని, గతంలో వసూలు చేసిన పనుల గురించి అడిగితే తమపై దుర్భాషలాడి, దురుసుగా ప్రవర్తించాడన్నారు. గతంలో ఇంటి పన్ను రూపంలో వసూలు చేసిన నిధులను ప్రభుత్వ ఖాతాలో జమ చేయకుండా దుర్వినియోగం చేసిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలన్నారు. వినతి అందజేసిన వారిలో వార్డు సభ్యులు కాల్వ రజిత శ్రీనివాస్, కన్నూరి శశి కుమార్, పుల్లెల సుమన్ ఉన్నారు.

# గట్టుదుద్దనపల్లిలో రైతు ఆత్మహత్య

**మానకొండూర్, ప్రభాతవార్త:** మండలంలోని గట్టుదుద్దనపల్లి గ్రామంలో గొర్రెంకల చిన్న ఎల్లయ్య ( 55) అనే రైతు ఆర్థిక ఇబ్బందులతో , చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు మంగళవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గట్టుదుద్దనపల్లి గ్రామానికి చెందిన గోరింకల చిన్న ఎల్లయ్య తనకున్న నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిలో పంట సాగు చేసుకుంటూ జీవిస్తున్నా డు. వ్యవసాయ పంటకు సరిపడా సాగునీరు లేక తన పొలంలో వ్యవసాయ బావి తవ్వించినప్పటికీ బావిలో బండరాయి వచ్చింది. దీంతో బోరు బావి వేసినప్పటికీ అందులో కూడా బండ పడడంతో ఆర్థికంగా నష్టపోయానని బాధపడుతుండే వాడని, దీంతో చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై తన వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ సంజీవ్ తెలిపారు.

# చోరీ కేసుల్లో నలుగురు నిందితుల అరెస్ట్

సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాల స్వాధీనం

భీమారం / మేడిపల్లి, ప్రభాతవార్త:

మేడిపల్లి, కోరుట్ల పరిధిలో జరిగిన చోరీ కేసులను ఛేదిస్తూ మేడిపల్లి పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ నెల 24 అర్థరాత్రి మేడిపల్లి గ్రామంలోని మహాలక్ష్మి మొబైల్ షాప్‌లో 9 కొత్త సెల్ ఫోన్లు చోరీ చేయగా, 27 అర్థరాత్రి కోరుట్ల పట్టణం హాజీపూర్ ప్రాంతంలో ఒక మోటార్ సైకిల్ దొంగతనం జరిగింది. ఈ ఘటనలపై కేసులు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఈరోజు మేడిపల్లి గ్రామ శివారులో నిందితులు పడాల దినేష్ పొలాస, అర్షద్ ఖాన్ కోరుట్ల, పిట్టల అరవింద్ చందుర్తి, జగదీశ్వర్ నిజామాబాద్ లను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 9 కొత్త సెల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్స్ పురుషోత్తం, నాగరాజులను మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, కోరుట్ల సీఐ సురేష్ బాబు, మెట్పల్లి డీఎస్పీ రాములు అభినందించారు. ఈ సందర్భంగా మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నిందితులను గుర్తించడంలో సీసీటీవీ కెమెరాలు ఎంతో ఉపయోగపడ్డాయని, చోరీలను నివారించడానికి ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో, వ్యాపార సంస్థల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.



# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని భక్తులు దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజన, ఆర్డీవో దివాకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. అనంతరం గరుడ వాహనంపై స్వామివారికి పుర వీధుల ఊరేగించారు. ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవిలు



బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యతిరాజం నరసయ్య, ఆలయ ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, ధర్మకర్తలు శ్రీనివాస్, దివాకర్, గంగాధర్, రాములు, విజయ్, పద్మ లతో పాటు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఘనంగా శ్రీవారి ఉత్తర ద్వార దర్శనం

**కథలాపూర్ ప్రభాతవార్త:**



కథలాపూర్ మండలం దుంపేటలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఘనంగా ఉత్తర ద్వార దర్శనం జరిగింది. కాగా మండలంలోని ధూమ్ పేట.కథలాపూర్ తోపాటు వివిధ గ్రామాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో సర్పంచులు. అన్ని పార్టీల నాయకులు. ప్రజలు పాల్గొన్నారు. ప్రజలు భక్తులు ఉత్తర ద్వార గుండ స్వామి వారిని దర్శించుకున్నారు.

# ఘనంగా భగవాన్ శ్రీ రమణ మహర్షి 146వ జయంతి వేడుకలు

**భీమారం, ప్రభాతవార్త:**



భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో అరుణాచల శివ గిరి గురు భగవాన్ శ్రీ రమణ మహర్షి సద్గురు దేవుని 146వ పరమ పవిత్రమైన పుట్టిన రోజు వేడుకలు మంగళవారం రోజున భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని పద్మశాలి సంఘము ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటల నుండి ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా, ప్రశాంత వాతావరణంలో కొనసాగింది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవాన్ శ్రీ రమణ మహర్షి బోధనలను స్మరించుకున్నారు. మన అహంకారాన్ని నాశనం చేసి, కృప, భక్తి, జ్ఞానం, ముక్తి, మోక్షాలను అనుగ్రహించే మహానుభావుడైన భగవాన్ శ్రీ రమణ మహర్షి స్వర్ణ హస్తములతో తెలుగులో రచించిన శ్రీ అరుణాచల అక్షరమణమాల 108 శ్లోకాలు భక్తి భావంతో పారాయణం చేశారు.అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించగా, భక్తులు ఎంతో ఆనందంతో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా అరుణాచలేశ్వరుని, భగవాన్ శ్రీ రమణ మహర్షి సద్గురు దేవుని కృప, కరుణ, కటాక్షం, రక్షణ లభిస్తాయని నిర్వాహకులు ప్రార్థించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం గ్రామంలో భక్తి వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు, ప్రశాంతతను కలిగించిందని పాల్గొన్న భక్తులు తెలిపారు

## దేశయిపేట్‌లో జాతీయ రైతు దినోత్సవ వేడుక

**భీమారం, ప్రభాతవార్త:**



భీమారం మండల పరిధిలోని దేశయిపేట్ గ్రామంలో జాతీయ రైతు దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం రైతులకు అవగాహన కల్పిస్తూ, సాగు రంగ ప్రాముఖ్యతను చాటింది. ఈ సందర్భంగా కోరుట్ల శాఖ నిర్వాహకులు ..బికే రాజేశ్వరి.. మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో రసాయనిక ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల భూమి సారాన్ని కోల్పోతోందని, అదే సమయంలో పండించే ఆహారం కూడా ఆరోగ్యానికి హానికరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చాలంటే పాతకాలపు సహజ వ్యవసాయ విధానాల వైపు రైతులు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా భూమి సారాన్ని తిరిగి పెంచడమే కాకుండా, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించవచ్చని ఆమె వివరించారు. రైతులే సమాజానికి నిజమైన ఆహారదాతలని పేర్కొంటూ, వారి సేవలు నిరంతరం ప్రశంసనీయమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ రైతులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే లక్ష్యంగా ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో భక్తుల కోసం మాల విరమణ మండపం, భక్తుల సౌకర్యార్థం గదుల నిర్మాణానికి కోసం టీటీడీ నుండి రూ. 35 కోట్ల 19 లక్షలు మంజూరు చేయించినందుకు గాను కొణిదెల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి చిత్రపటానికి కోరుట్ల కార్గిల్ చౌరస్తా వద్ద పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గంగం అజయ్ కుమార్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఎర్ర రాజ్ కుమార్ కిషోర్ కుమార్, వర్ధన్, ఎర్ర ఆనంద్, మారంపల్లి అశోక్, సుమన్, అల్వాల శంకర్, నర్సయ్య, భూమా సాయన్న, రాజేష్, సొప్పరి లక్ష్మణ్, శంకు ఆనంద్, అబ్బురి ఆనంద్, ఎలగందుల అజయ్, పోగుల భూమయ్య, జనసేన పార్టీ నాయకులు హిందూ బంధువులు పాల్గొన్నారు. శనివారం జరగబోయే భూమిపూజ కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ గారు విచ్చేస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ పాల్గొనాలని కోరారు.

## శ్రీ వెంకటేశ్వర శివాంజనేయ స్వామి దర్శనం

**భీమారం, ప్రభాతవార్త:**

వైకుంఠ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర శివాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారిని వేకువజామునే స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తి భావంతో ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కంచి రమేష్, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు కొత్తపెల్లి అజయ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి సయ్యద్, అడ్లగట్ట ప్రేమ్, ఎండి అమీర్, ఉత్కం అజయ్, కట్ట శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలికి ఘన సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త:**



ఇటీవల రాష్ట్ర ఐ ఎం ఏ మహిళా విభాగం అధ్యక్షురాలిగా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వీటీ అనుప్ నియమింపబడ్డ సందర్భంగా , ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి నేమూరి భూమయ్య ఆధ్వర్యంలో ఘన సన్మానించారు. ఈ సందర్భంగా నేమూరి భూమయ్య మాట్లాడుతూ స్వీతి అనూప్ ఇంకా ఎన్నెన్నో పదవులు అలంకరించాలని కోరుట్ల కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సాయిబాబా ఆలయ చైర్మన్ బాలే నరసయ్య ధర్మకర్తలు గడ్డం కిరణ్, చిలివేరి విద్యాసాగర్,నిమ్మల శ్రీనివాస్, కోటగిరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;** జగిత్యాల జిల్లా రియల్ ఎస్టేట్ అండ్



కన్స్రక్షన్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి 2026 నూతన సంవత్సర క్యాలండర్ ను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడువాల లక్ష్మణ్ నాయకులు దుమాల రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఎం డి జమాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుమాల తిరుపతి కోశాధికారి చంద్రశేఖర్ సహాయ కార్యదర్శి కొంక సత్యం డైరెక్టర్లు సలాం, చిట్యాల గంగజాం, జూపల్లి ప్రతాప్, మోయిద్ ,గుర్రం చందన్ కుమార్,బొల్లంపల్లి సంపత్ కుమార్, మాజీ ఎంపీపీ మహేష్, కండ్లపల్లి సర్పంచ్ బాలే గంగారాం,మాజీ సర్పంచ్ చందా శేఖర్,వంజరిపల్లి సర్పంచ్ గంగామల్లయ్య , తధితరులు పాల్గొన్నారు.

## బక్కూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

– ఆదర్శంగా నిలిచిన యువకుడు




**భీమారం, ప్రభాతవార్త:** భీమారం మండలంలోని కమ్మరిపేట గ్రామానికి చెందిన ఓ మహిళకు అత్యవసర సమయంలో రక్తం అవసరం ఏర్పడగా, కుటుంబ సభ్యులు బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్‌ను సంప్రదించారు. ఆయన సూచనల మేరకు భీమారం మండల కేంద్రానికి చెందిన యువకుడు పల్లి వంశీ ముందుకొచ్చి రక్తదానం చేసి మానవతా సేవకు నిదర్శనంగా నిలిచాడు. సమయానికి రక్తం అందడంతో మహిళ ప్రాణాపాయం నుంచి బయటపడింది. ఈ సందర్భంగా రక్తదానం చేసిన పల్లి వంశీని బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.

# వైభవోపేతంగా వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు

## పాల్గొన్న కలెక్టర్ దంపతులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లిలో వైకుంఠ ఏకాదశి పర్వదినం వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. కలెక్టరేట్ ప్రాంగణంలో గల శ్రీ అలివేలు మంగ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం 4 గంటల నుండే సుప్రభాత సేవతో మొదలుకొని, స్వామి వారి ఆరాధన కార్యక్రమం దేవస్థాన ఆలయ ఆస్థాన అర్చకులు రంగాచార్యుల వేదమంత్రాల పఠనంతో వైభవంగా జరిగింది. అనంతరం జరిగిన స్వామి వారి పల్లకి సేవలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని తమ భక్తి శ్రద్ధలతో స్వామివారిని ఆలయం చుట్టూ ఊరేగించారు. తర్వాత జరిగిన ప్రత్యేక నక్షత్ర హారతి తీసుకొని భక్తులందరూ స్వామివారి ప్రసన్నం చేసుకోవడం జరిగింది. తదనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన ప్రీతికరమైన తీర్థ ప్రసాదాలు భక్తులందరూ స్వీకరించి స్వామివారి సేవలో తరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష సతీసమేతంగా పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది, ఈ ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిన ఆలయ సంఘంను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ వేణు



ఆలయానికి వచ్చి స్వామి వారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమాలన్నింటినీ పెద్దపల్లి జిల్లా టిఎన్జీఓ అధ్యక్షులు, ఆలయ సంఘం చైర్మన్ బొంకూరి శంకర్ గగ్గురుండి పర్యవేక్షించి, స్వామి వారి అన్ని కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా భక్తులతోపాటు, చుట్టుపక్క గ్రామాల భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సంఘ సలహాదారు ప్రభాకర్‌తోపాటు ఆలయ సంఘ సభ్యులు సత్యనారాయణ, సందీప్ రెడ్డి, శ్రీకాంత్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, సురేష్, శ్రీనివాస్, శ్రీనివాస గౌడ్, రాజ్ కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని పిఓకు వినతి

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలంలోని నాగపల్లి గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 2 ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్‌కు గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ముందుగా పిఓను ఆమె సన్మానించారు. అనంతరం గ్రామంలోని సమస్యలను వివరించారు. సి బ్లాక్‌లో ముళ్ళపొదలు, బ్యాక్ వాటర్, స్మశాన వాటిక వద్ద ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన పిఓ త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండవేన ప్రభాకర్ యాదవ్, గద్దల శంకర్, కాటా అనిల్, నక్క హర్షవర్ధన్, పోలు రమేష్, కన్నూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ 3లో 72శాతం బొగ్గు ఉత్పత్తి

### అడ్రియాలలో 0.18లక్షల టన్నుల ఉత్పత్తి

### ఉత్పత్తి వివరాలు వెల్లడిరచిన జీఎంలు



రామగిరి, ప్రభాతవార్త: సింగరేణి ఆర్జీ 3లో డిసెంబర్ మాసానికి 6లక్షల టన్నులకు గాను 4.34లక్షల టన్నులతో 72శాతం బొగ్గు ఉత్పత్తి జరిగిందని జీఎం నరేంద్ర సుధాకర్ రావు తెలిపారు. మంగళవారం రామగిరి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్పత్తి వివరాలు వెల్లడిరచారు. నిర్దేశించిన 60.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి (మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను 32.59 లక్షల క్యూబిక్ మీటర్లతో 54 శాతం ఓబి (మట్టి) వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 5.20 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందని చెప్పారు. అందరి సహకారంతో రెండున్నర సంవత్సరాలు ఆర్జీ 3 జీఎంగా విధులు నిర్వహించానని, ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జీఎం కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్‌కి డిసెంబర్ నెలలో నిర్దేశించిన 1.65 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.18 లక్షల టన్నులు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. నూతన ప్యానల్ పనులను త్వరలో పూర్తి అవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ వివి సుధాకర్ రెడ్డి, ఎస్ఓటుజీఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫాంటింగ్, జె.రాజశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.శంకర్, ఐఈ డిజీఎం బిటి మురళీ కృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిపిఎం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ పి.రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున 7వ వార్డులో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మానుమండ్ల రామమ్మ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 7వ వార్డు లోని ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు ఏర్పాటు చేసిన సందర్భంగా వార్డ్ మెంబర్ రామమ్మ కి,ఎస్సీ కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మానుమండ్ల సంపత్,నెరువట్ల ఆనంద్,మానుమండ్ల భూమయ్య, ఎదుల్ల అంజయ్య,మల్యాల కొమురయ్య, నెరువట్ల కిట్టయ్య, మానుమండ్ల దుర్గయ్య,నెరువట్ల అంజయ్య,నెరువట్ల శంకరయ్య, ఇరువురాల లక్ష్మి,మానుమండ్ల దేవమ్మ, నెరువట్ల కనకమ్మ, మానుమండ్ల లక్ష్మి,దేవమ్మ, మొదుపల్లి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు



ప్రభాతవార్త కోనరావుపేట: మద్యం సేవించి వాహనాలు నడపరాదు డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఎవరిని ఉపేక్షించేది లేదు అని కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి అన్నారు మంగళవారం ఆయన పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది చిన్న తప్పు కాదని, అది ఇతరుల ప్రాణాలతో ఆడుకునే ప్రమాద కరమైన నేరమని పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు అనాధలవుతున్నాయని, అలాంటి ఘటనలను అడ్డుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నూతన సంవత్సరం అనేది అందరూ కలిసి సంతోషంగా మీయొక్క కుటుంబం తో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని అన్నారు

# దర్శనాన్ని వేగంగా, సౌకర్యంగా చేసుకునేలా ఏర్పాట్లు ముమ్మరం

- అధికారులు సమన్వయంతో అన్ని సౌకర్యాలు కల్పించాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం



వేములవాడ, ప్రభాతవార్త:వేములవాడ రాజన్న ఆలయ అనుబంధ దేవాలయం భీమేశ్వర ఆలయంలో భక్తులు స్వామివారి దర్శనాన్ని వేగంగా, సౌకర్యంగా చేసుకునేలా ఏర్పాట్లు ముమ్మరం చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జాతర చైర్ పర్సన్, ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో మహాశివరాత్రి జాతర నిర్వహించనున్న నేపథ్యంలో వేములవాడలోని భీమేశ్వర సదన్ ఆవరణలో వివిధ శాఖల అధికారులతో జాతర సమన్వయ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. జాతర చైర్ పర్సన్, ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేష్ బిగితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి ఆలయం దాకా, వేములవాడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే రోడ్లలో మరమ్మత్తులు, నిర్మాణాలు, పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్సులు సిద్ధం చేయాలని సూచించారు. తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, దానికి ఒక అధికారిని నియమించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణ వేములవాడ మున్సిపల్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, ఎక్కడా ఇబ్బంది రాకూడదని స్పష్టం చేశారు. భక్తులకు అల్పాహారం ఉప్మా, పులిహోరా, పెరుగు అన్నం, నీటి వసతి చక్కటి వాతావరణంలో కల్పించాలని సూచించారు. ప్రతి జాతర ప్రదేశాల్లో నాణ్యమైన తాగునీటిని అందుబాటులోకి పెట్టాలని ఆదేశించారు. త్వరలో మరో సమావేశాన్ని నిర్వహిస్తామని, అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాబాయి, ఆలయ ఈఓ రమాదేవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులున్నారు.

# మహిళలకు చీరల పంపిణీ

ఓదెల, ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళలందరికీ కోసం ఒకే విధంగా ఉండేలా ప్రతి ఒక్క మహిళా సభ్యు రాలికి చీరలను అందించాలనే ఉద్దేశంతో ఇందులో భాగంగా ఎన్నికల ముందు మహిళా సంఘ సభ్యులు అందరూ ఒక డ్రెస్ కోడ్ ఉండేలా చీరల పంపిణీ చేశారు అంతలో ఎన్నికలు రాగానే పంపిణీ కార్యక్రమం నిలిచిపోవడంతో మంగళవారం ఓదెల మండలంలోని బాయమ్మపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో మహిళా సభ్యులందరికీ చీరలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజు,ఉప సర్పంచ్ గాలి రాజుయాదవ్, వార్డ్ మెంబర్స్ పడాల సరిత, మద్దూరి మమత, దయ్యాల సునీత అధ్యక్షురాలు ఆలేటి స్వప్న నాయకులు పడాల రాజు పటేల్ కావటి రాజు యాదవ్ దయ్యాల తిరుపతి మద్దూరి గంగయ్య తదితరులు పాల్గొన్నారు

# నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

## -ఎస్సై దికొండ రమేష్

ఓదెల, ప్రభాతవార్త :



నూతన సంవత్సర వేడుకలు ఓదెల మండలంలో శాంతి భద్రతలకు భంగం కలగకుండా ఉండేందుకు ప్రజల భద్రతలను దృష్టిలో ఉంచుకొని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై దికొండ రమేష్ తెలిపారు డిసెంబర్ 31వ తేది రాత్రి 6 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ కొల నూర్, ఓదెల , కనగర్తి ,గుంపుల, పొత్కపల్లి లో చెక్ పోస్ట్ పెట్టి స్పెషల్ టీమ్స్‌తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు,డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరస్తామని వాహనం సీజ్ చేసి లైసెన్సు రద్దు చేయడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గంజాయి డ్రగ్స్ ఇతర మదకద్రవ్యాలు సేవించే వారిపై ఎప్పటికప్పుడు డ్రగ్స్ టెస్టింగ్ కిట్ల ద్వారా తనిఖీలు నిర్వహిస్తామని వారిపై చర్యలు తీసుకొని జైలుకు పంపుతామని నూతన సంవత్సర వేడుకలలో ఆర్కెస్ట్రా ,డీజేలు ,మైకులు ఉపయోగించడం బాణాసంచా నిషేధం నిబంధనలు అధికమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ముఖ్యంగా యువతపై కేసు నమోదు అయితే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వబడవని యువత గమనించాలని అన్నారు అదేవిధంగా ముందస్తుగా ఎస్సై దికొండ రమేష్ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# పౌరహక్కుల దినోత్సవం

రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలం బుధవారంపేటలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రవి శంకర్ మాట్లాడుతూ దళితుల పట్ల ఎవరూ వివక్ష చూపిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంటరానితనం నిర్మూలించడం మనందరి బాధ్యత అన్నారు. కుల మత బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలన్నారు. రెండు గ్లాసుల విధానానికి స్వస్తి పలకాలన్నారు. కుల మతాలను ప్రేరేపించిన వారిపై చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్, ఉప సర్పంచ్ బుద్దార్తి విజయ బుచ్చన్న, జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, జీపిఓ రాజేష్, పంచాయతీ కార్యదర్శి రాకేష్ ఉన్నారు.

# గోదావరి పుష్కర అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధం

**వాల్గొండ రామలింగేశ్వరుడి, శ్రీ గంగా గౌరీశ్వర , వివి రావు పేట ఆలయాల్లో ఏర్పాట్లకు ప్రణాళికలు.**





**మల్లాపూర్ ,ప్రభాతవార్త:** మల్లాపూర్ మండలం వాల్గొండ శ్రీ రామలింగేశ్వర, వివి రావు పేట శ్రీ గంగా గౌరీశ్వర దేవాలయాల్లో వివిధ గోదావరి క్షేత్రం ల వద్ద 2027లో జూన్లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు అవసరమైన వసతులు చేపట్టేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈవిషయమై గత పది రోజుల క్రితం జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడు ఆధ్వర్యంలో అధికారుల బృందం ఈప్రాంతంలో పర్యటించి చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ఆలయ కమిటీతోపాటు గ్రామ సర్పంచ్, గ్రామస్తుల నుంచి పుష్కరాలకు ఏర్పాట్లపై ప్రతిపాదనలు తీసుకొని సమీక్షించారు. దేవాదాయ శాఖ, నీటిపారుదల తాగునీరు, రెవెన్యూ ,విద్యుత్ శాఖల, అధికారులు పరిశీలించి తుది నివేదికలను తయారు చేసే ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంది. ఈనేపథ్యంలో గతంలో ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా వసతులు కల్పించాలని గ్రామస్తులు పరిసర ప్రాంత భక్తులు కోరుతున్నారు. అవసరాలు ఇవి... త్రికుటాలయం చుట్టూ ప్రాంగణం విస్తీర్ణం పెంచడంతోపాటు, అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఉపయోగపడేలా క్యూ లైన్ ల ఏర్పాటు. ఆలయం ఆవరణతో పాటు రహదారుల వెంబడి విద్యుత్ సరఫరా వ్యవస్థ మెరుగుపరచాలి. గోదావరి తీరంలో ప్రస్తుతం ఉన్న గాట్లకు సమీపంలో 50 మీటర్ల చొప్పున మరో రెండు ఘాట్లు నిర్మించాలి. ఆలయ ఆవరణలో కళ్యాణమంటపంతో పాటు పార్కింగ్ వసతి అందుబాటులోకి తేవడం, డార్మెంటరీ హాలు కర్మకాండ నిర్వహణకు హాలు, ఆశ్రమానికి వెళ్లే మార్గంలో వంతెన నిర్మాణం, 100 మంది ఒకేసారి ఉపయోగించుకునేలా మరుగుదొడ్ల వసతి కల్పించాలి. కరకట్ట భవనాన్ని నిర్మించాలి, పుష్కరాలకు తొమ్మిది లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నదని, ఇన్ అవుట్ మార్గంలో రహదారులు ప్రత్యేకంగా నిర్మిస్తే రద్దీ సమస్య తలెత్తకుండా చూడవచ్చు. భక్తుల దాహార్తి తీర్చేందుకు లక్ష లీటర్ల సామర్థం కలిగిన ట్యాంక్ నిర్మించాల్సిన అవసరం ఉంది. కాగా శ్రీ రామలింగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ స్నాబారి శంకర్ మాట్లాడుతూ.. గత మూడు పుష్కరాలు విజయవంతంగా పూర్తయ్యాయని, కాశీ తర్వాత ఇక్కడే శ్రీరాముడు ఆలయం నిర్మించాడని పురాణాలు చెబుతున్నాయని ఆయన అన్నారు.

## పనులు తొందరగా ప్రారంభిస్తేనే మేలు..

**లోపారపు వసంత,సర్పంచ్,**



వాల్గొండ. ప్రభుత్వం ముందు చూపుతో ప్రణాళికలను సిద్ధం చేయడంతో పాటు నిధులను సకాలంలో విడుదల చేస్తే మరో ఏడాదిన్నరలో జరిగే పుష్కరాల వరకు పనులు పూర్తవుతాయి. ఆధ్యాత్మిక శోభను సంత రించుకున్న రామలింగేశ్వర క్షేత్రానికి అవసరమైన మీర నిధులు మంజూరు చేస్తేనే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడవచ్చు.

## అభివృద్ధి పనులకు విన్నపం..

**వెంకటేష్, సర్పంచ్, వెంకట్రావుపేట్.**



పురాతన ఆలయం అయిన శ్రీ గంగా గౌరీశ్వర దేవాలయం పుష్కర ఘాట్లు, మరుగుదొడ్లు, కేశఖండన శాలలు, పంపుసెట్స్, బోరు, సిసి రోడ్డు 600 మీటర్లు, తారు రోడ్డు రెండు కిలోమీటర్లు, పుష్కర శేట్స్, ధర్మశాలలు, షెడ్డు ల గురించి అధికారులకు వినతి పత్రం అందజేశాం.

# మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోనెల కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం గ్రామ సర్పంచ్ కొలిపాక రజిత శ్రీనివాస్ మృతురాలి ఇంటికి చేరుకొని తన నూతన పాలకవర్గమైన ఉప సర్పంచ్ ఆర్షం శ్రీనివాస్, వార్డ్ సభ్యులతో కలిసి మృతురాలికి కుటుంబానికి 5016 రూపాయలు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఆయన వెంట వార్డు సభ్యులు మోరే వసంత శ్రీనివాస్, సుజాత కృష్ణ, నాని యాదవ్, ఆర్షం రాజయ్య, భవాని కుమార స్వామి, కర్రె కొమురయ్య, మల్లేష్, కారోబార్ మహేష్ లు ఉన్నారు.

**-- బిజెపి నేత ఆర్థిక సహాయం...**

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేదస్తుడైన మిడిదొడ్డి రాజయ్య వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకొన్న అదే గ్రామానికి చెందిన మండల బిజెపి నేత ఉడుత కుమార్ మంగళవారం మృతుని ఇంటికెళ్ళి మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు రూ. 5000 లు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఆయన వెంట మిడిదొడ్డి రవి, కిష్టయ్య, సమ్మయ్య తో పాటు తదితరులు ఉన్నారు.

# గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల కేంద్రంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కోసం మంగళవారం ఉచిత మందులు త్రాగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 1120 గొర్రెలు, 155 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని స్టేట్ మానిటరింగ్ ఆఫీసర్ హైదరాబాద్‌కు చెందిన డా. దేవేందర్ ఏడి తో పాటు జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖాధికారి డా. వై. రాధాకిషన్ డిడి పరిశీలించారు. ఈ సందర్భంగా కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డా. వినయ్ విఏఎస్, డా. బాలకృష్ణ విఏఎస్, సుమన్ ఎల్ఎస్ఏ గట్టయ్య ఓఎస్, గోపాలమిత్ర సాధిక్‌తో పాటు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. నట్టల నివారణ ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# వీణవంక మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా శ్రీనివాస్

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా లస్మక్కపల్లి సర్పంచ్ గెల్లు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా హిమ్మత్ నగర్ సర్పంచ్ జడల శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వీణవంక మండల కేంద్రములో సోమవారం రాత్రి 26 గ్రామాల సర్పంచులకుగాను 16 గ్రామాల సర్పంచులు సమావేశమై సర్పంచుల ఫోరం అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమ పై నమ్మకముంచి ఏకగ్రీవంగా ఎన్నుకొన్న సర్పంచులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఫోరం అనేది పదవుల కోసం కాకుండా, గ్రామాల సమస్యలను సమష్టిగా పరిష్కరించేందుకు బలమైన వేదికగా మారాలని తమ ఆకాంక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చొప్పరి సారమ్మ సారయ్య, ఎస్. చంద్రమౌళి, ఎ. మాదాజీ, అందే శ్రీమతి కుమార్ తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

# మెట్ పల్లి డిపో మేనేజర్ గా సరస్వతి నియామకం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



మెట్ పల్లి డిపో నూతన మేనేజర్ గా సరస్వతి నియామకమయ్యారు. వరంగల్ రీజినల్ ఆఫీస్ లో సిఐగా పనిచేసిన సరస్వతి మెట్పల్లి డిపో కి ప్రమోషన్ పై డిపో మేనేజర్ గా నియమితులయ్యారు. కాగా మంగళవారం మెట్ పల్లి డిపోలో డిఎం గా పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మెట్ పల్లి డిపో అభివృద్ధి కోసం పాటుపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డిప్యూటీ ఆర్ ఎం భూపతిరెడ్డి, దేవరాజ్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాతరంలో వారసంత ప్రారంభం

**మల్లాపూర్, ప్రభాతవార్త:**



మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో వారసంతను సర్పంచ్ పోతవేణి కిషన్ గౌడ్ ఉప సర్పంచ్ బేతి జగన్ రెడ్డి వార్డు సభ్యుల కలిసి ప్రారం భించారు. ప్రతి మంగళవారం గ్రామంలో వారసంత నిర్వ హిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలోని మహిళలు బయట ఎక్కడ వెళ్లకుండా ఇక్కడనే అన్ని వస్తువులు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉడుగుల శేఖర్, ఎర్ర సులోచన రాజం, జంగా దేవతి ముత్యం, పుల్లెపువ్వులు, ఆర్మూర్ మమత శ్రీనివాస్, బోండ్ల నర్సయ్య, మైదం లత, పొడల నరేష్ అచ్చ దేవక్క చిన్న రాజాం, వి డి సి చైర్మన్ పోతర్ల ప్రవీణ్, కుర్మా చిన్నారెడ్డి, తిరుపతి విడిసి సభ్యులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు...

**-- సిఐ హరికృష్ణ**

**కమలాపూర్, ప్రభాత వార్త:** డిసెంబర్ 31రోజున నిబంధనలు ప్రజలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని సిఐ హరికృష్ణ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు భగవంతుని ఆశీస్సులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు చేకూరాలని, పాడి పంటలు పండి ప్రజలంతా సుఖవంతమైన జీవితాన్ని పొందాలని సిఐ హరికృష్ణ తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి ఎవరైనా ప్రజలను ఇబ్బందులు పెట్టిన, న్యూసెన్స్ క్రియేట్ చేసిన, తాగి వాహనాలు నడిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు డిసెంబర్ 31 రాత్రి బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, తాగి వాహనాలు నడపకూడదని, ప్రజలను ఇబ్బందులు పెట్టకూడదని హెచ్చరించాడు. పోలీసుల సూచనలను పాటించాలని, ప్రజలు సహకరించాలని హరికృష్ణ కోరారు.

## పర్మిట్ రూములపై చర్యలు తీసుకోవాలి



సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

:మద్యం అమ్మకాలపై నియంత్రణ విధించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న పరిమిట్ రూములపై చర్యలు తీసుకోవాలి ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం డిమాండ్ చేశారు.పర్మిట్ రూములపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఏఐఎఫ్టీయూ న్యూ, పిఒడబ్ల్యూ , బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలు రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తూ వాటిపై అచ్చే ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడిపించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో మేము అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తామన్నారు. మద్యం పాలసీ పైనే ప్రభుత్వాన్ని నడుపుతూ సంక్షేమ పథకాల అమలు కోసం డబ్బు సమకూర్చుకుంటున్నది అన్నారు . వైన్స్ లకు కు అనుబంధంగా ఉన్న పర్మిట్ రూములు విచ్చలవిడిగా సిట్టింగులు నిర్వహిస్తూ కుర్చీలు బెంచీలు నిబంధనలకు విరుద్ధంగా నడిపించడం జరుగుతుందన్నారు. బారుషాపులను తలదన్నేలా పర్మిట్ రూములు నడుస్తూ ఉన్నవి వీటిపై ఫిర్యాదు చేసిన మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తున్న అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు . బెల్ట్ షాపులకు మద్యం రవాణా చేస్తున్న వైన్స్ లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి రవీందర్, ఎర్రజెండా బీడీ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ అనసూర్య , పిఒడబ్ల్యూ స్త్రీ సంఘటన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకురాలు సంగీత, జక్కని త్రివేణి, గుజ్జే దేవదాసు,ఆకలి సత్తయ్య,పంతం సుజాత, గడదాస్ లతా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

## శాంతియుతంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఎలాంటి గొడవలు లేకుండా ప్రతి ఒక్కరు సంతోషాల మధ్యన న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని ఎస్సై అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం గంభీరావుపేట పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 31 పురస్కరించుకొని మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు విస్తృతంగా చేపట్టనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. మద్యం సేవించి తనిఖీల్లో తేలితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వేడుకల సందర్భంగా అర్ధరాత్రిల్లు డీజే లు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షి ంచేది లేదని స్పష్టం చేశారు. మండల వ్యాప్తంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరిగేందుకు పోలీస్ శాఖ పక్షాన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా రోడ్డు పై కేకులు కట్ చేయటం, ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డి జే లు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఎవరిని ఉపేక్షి ంచేది లేదని వారిపై చర్యలు తప్పవని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు ఇష్టానుసారంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. ఇల్లు, ప్రైవేట్ ఆస్తులు, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలు పగలగొట్టడం లాంటి చర్యలకు పాల్పడితే కేసులు తప్పవన్నారు. నిబంధనలు అతిక్రమించి ఉల్లంఘించినట్లు కనిపించిన పక్షంలో ప్రజలు తక్షణం 100 డయల్ కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని పేర్కొన్నారు. వేడుకలను ప్రజలు, యువకులు తమ ఇండ్లలోని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతారణంలో వేడుకలు జరుపుకోవాలని కోరారు.




## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త



:సిరిసిల్ల పట్టణంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. (ముక్కోటి ఏకాదశి) పర్వదినం సందర్భంగా భక్తులు వైకుంఠ దర్శనం , ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. కృష్ణ మందిరం, వెంకటేశ్వర స్వామి , పలు ఆలయాలలో వైకుంఠ దర్శనం కు భక్తులు దర్శనం చేసుకున్నారు . అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుంటే పునర్జన్మ ఉండదని, మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం . స్వామివారిని పురవీధులలో శావాపై ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శనం చేసుకున్నారు.

## శాంతినగర్ డబుల్ బెడ్రూమ్ ఇండ్ల ఎదుట బిజెపి శ్రేణుల నిరసన

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు అందజేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శాంతినగర్ డబుల్ బెడ్ రూమ్ ఎదుట బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుని, పిచ్చిమొక్కలతో నిండి పోవడం జరిగిందన్నారు. ప్రజల కోసం నిర్మించిన ఇళ్లు ఇలా నిర్లక్ష ్యంతో ప్రజాధనానికి వృధా అవుతుంది అన్నారు . ఖాళీగా ఉన్న ఇళ్లలో ఎలక్ట్రికల్ వైర్లు, మోటార్లు, ఐరన్ సామాగ్రి దొంగల పాలవుతుందన్నారు .ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతుందన్నారు .గత ప్రభుత్వంలో మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. డ్రాలో ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని పట్టాలను అందజేయాలని అన్నారు.కిరాయిలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ఈ డబుల్ బెడ్రూమ్ ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, మెరుగు శ్రీనివాస్, మోర రవి, నరసయ్య, దూడం సురేష్, శ్రీనివాస్, శ్రీధర్, అంకారపు రాజు, శేఖర్ , అభి , కనుకయ్య దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాత వార్త



: ఆనందోత్సాహాల మధ్య కుటుంబ సభ్యులతో కలసి ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి తెలిపారు. మంగళవారం సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డిఎస్పి నాగేంద్ర చారి మాట్లాడుతూ పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డీజేలు,అధిక శబ్దం వచ్చే బాక్స్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం,ర్యాష్ డ్రైవింగ్ చేయడం , త్రిబుల్ రైడింగ్ నిర్వహిస్తే కేసులతో పాటు జైలు శిక్ష విధించబడుతుంది అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు,యువత నూతన సంవత్సర వేడుకలను తమ కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే,వాహనాల యజమానులపై, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు

## వాహన తనిఖీలు విస్తృతం

ఇల్లంతకుంట, ప్రభాతవా

మద్యం సేవించి వాహనం నడిపితే శిక్ష తప్పదని స్థానిక ఎస్ ఐ అశోక్ హెచ్చరించారు.మంగళవారం విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ మండలములో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు విస్తృతంగా చెప్పడతామని సూచించారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డీజేలు,అధిక శబ్దం వచ్చే బాక్స్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం,ర్యాష్ డ్రైవింగ్ చేయడం , త్రిబుల్ రైడింగ్ నిర్వహిస్తే కేసులతో పాటు జైలు తప్పదన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు,యువత నూతన సంవత్సర వేడుకలను తమ కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.

## మెరుగైన ఆరోగ్యం కోసం జీవాలకు నట్టల నివారణ మందులు.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం లక్ష ్మీపూర్ గ్రామంలో జీవాల మెరుగైన ఆరోగ్యమే లక్ష ్యంగా ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు ఎలా ఇవ్వాలి,జీవాలకు సాధారణంగా వచ్చే వ్యాధులు,వాటి నివారణ చర్యల గురించి పశువైద్యాధికారి అంజిరెడ్డి ని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.పశుసంపద ఆరోగ్యంగా ఉంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొలపెట్టమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు అంజిరెడ్డి,మోనిక,గ్రామ సర్పంచ్ నాయిని సాయి కృష్ణ, తంగళ్ళపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులు బండి దేవేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మాందాటి తిరుపతి యాదవ్, ముఖ్య సలహాదారులు గోట్ల ఐలయ్య యాదవ్, చెన్నవేణి తిరుపతి యాదవ్, ఉప సర్పంచ్ పరశురాములు, ఏఎంసి డైరెక్టర్ బాలు,వార్డు సభ్యులు,గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు ఆర్కుటి రాములు, గోర్ల పెంపకం దారులు మల్లయ్య, పశు వైద్య శాఖ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు మంగళవారము తంగళ్ళపల్లి మండలంలో వైభవంగా జరిగాయి. ఉత్తర ద్వారా దర్శనానికి వేకువ జామున నుండి భక్తులు ఆలయాల్లో బారులు తీరారు. మండల కేంద్రంలోని స్వయంభు లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయం,శ్రీ సీతారామస్వామి ఆలయంతో పాటు తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ముందస్తుగానే ఆలయాలను పూలతో ఆలయ కమిటీ సభ్యులు అలంకరించారు.వైకుంఠ ఏకాదశి ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుని మంగళహారతులు సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా ఆలయాల కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

### ఉత్తర ద్వారా దర్శనానికై ఆలయాల్లో బారులు తీరిన భక్తులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు మంగళవారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. ఉత్తర ద్వారా దర్శనానికి వేకువ జామున నుండి భక్తులు ఆలయాల్లో బారులు తీరారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంతో పాటు లింగన్నపేట, కొత్తపల్లి తోపాటు తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ముందస్తుగానే ఆలయాలను పూలతో అలంకరించారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని పెద్ద ఎత్తున భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుని మంగళహారతులు సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా ఆలయాల కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షి ంచారు.



# గూడు చెదిరి.. తోడు కరువై అనాధలైన ముగ్గురు చిన్నారులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది చిన్న వయసులోనే ప్రేమ రక్షణ ఇచ్చే తల్లిదండ్రులు దూరం కావడంతో ముగ్గురు చిన్నారుల జీవితంలో తీరనిలోటును మిగిలించింది.తల్లి మృతదేహం పక్కన కూర్చుని అమ్మా లేవమ్మా అంటూఆ ముగ్గురు చిన్నారులు పెట్టిన రోదన అక్కడున్న ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం తలమాల గ్రామానికి చెందిన జ్యోతి పదిహేనేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గోపాల్‌ను ప్రేమించి వివాహం చేసుకుని కల్లెడకు వచ్చి గ్రామంలో ప్రభుత్వ భూమిలో చిన్న గుడిసెనే వేసుకుని జీవిస్తున్నారు వీరికి అంజలి 13, చిన్ని 6, మురళి 5 సంతానం. గోపాల్ ఏడాదిన్నర క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబానికి ఆధారం ఒక్కసారిగా కోల్పోయింది.భర్తను కోల్పోయిన బాధను గుండెల్లో దాచుకుని,ముగ్గురు పిల్లల భవిష్యత్తే లక్ష్యంగా జీవనం సాగించిన జ్యోతి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం కన్నుమూయడంతో ముగ్గురు చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరయ్యారు అంత్యక్రియలు నిర్వహించడానికి ఎవరు లేకపోవడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానికులు చొరవ తీసుకొని జ్యోతి తల్లి సోంబాయి,తండ్రి భీమ్‌లను ఆటోలో తీసుకొచ్చారు.అనంతరం మాజీ సర్పంచ్ అంకతి గంగాధర్,కారోబార్ సురేందర్ సహకారంతో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా అంత్యక్రియలు నిర్వహించారు గ్రామమంతా నిశ్శబ్దంగా ఆ తల్లికి చివరి వీడ్కోలు పలికింది. అనాధలైన ముగ్గురు చిన్నారులను,స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మధ్యాహ్న భోజనం అమలుపై అధికారులతో సమీక్ష

-మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలి

విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల కలెక్టరేట్లో మధ్యాహ్న భోజన పథకం అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాట్లాడుతూమధ్యాహ్న భోజన నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యా, వసతులు కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని అందుకు విద్యార్థుల తల్లిదండ్రుల ను సంప్రదించి అవగాహన కల్పించాలని తెలిపారు.ఎక్కడ సమస్యలు తలెత్తిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమీక్షలో జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరాజుల స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామి వారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా కుటుంబ సమేతంగా శ్రీ గోవిందరాజులను దర్శించుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గోవింద రాజుల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి, గ్రామ సర్పంచి బోడిగే లావణ్య అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్‌పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

బీర్‌పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుండే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకు న్నారు.ఉత్తర ద్వార దర్శనం:ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారు భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చారు. "గోవింద నామస్మరణ"తో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఉత్తర ద్వారం గుండా స్వామిని దర్శించుకుంటే మోక్షం సిద్ధిస్తుందనే నమ్మకంతో భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండి మొక్కులు తీర్చుకున్నారు.ప్రత్యేక అలంకరణ:ఉత్సవమూర్తులను రకరకాల పుష్పాలతో, ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు వివో శ్రీనివాస్, రఘు మరియు ఎండోమెంట్ పాలకవర్గం చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీసులు భారీ బందోబస్తు మరియు సౌకర్యాలను ఏర్పా టు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్ హరీష్, మరియు ఆలయ చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్లు ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



# జగిత్యాల వార్త

## ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:





జిల్లా కేంద్రం కూరగాయల మార్కెట్ లోని శ్రీ శ్రీనివాస, ఆంజనేయ, భవాని, శంకర,దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి భక్తులు క్యూ లో నిలబడి, శ్రీదేవి,భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకోవడం జరిగింది. ఒకవైపు మాతలు ఉదయం నుండి బ్యాచ్లవారీగా శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం చేస్తుంటే, మరోవైపు వేలాది మంది భక్తులు టవర్ నుండి ఆలయం దాకా క్యూలో నిలబడి దర్శనాలు చేసుకున్నారు. బాసెట్టి కృష్ణ అనే ఒక భక్తుడు శ్రీ వెంకటేశ్వర స్వామి అవతారంలో భక్తులందరికీ కనువిందు చేశాడు. శ్రీ వెంకటేశ్వర స్వామి వేషం పలు వురిని ఆకట్టుకుంది. ఈనాటి కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ, రుద్రంగి శశాంక మౌళి శర్మ,రాఘవేంద్ర శర్మ, అజిత్ శర్మ, రుద్రంగి గోపాలకృష్ణశర్మ, ఆలయ ఈవో.ఎస్. సురేందర్, ఆలయ అధ్యక్షుడు భాసెట్టి లవ కుమార్, మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం,భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైనా జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలో నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్. కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబేర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:**యైటింక్లయిన్ కాలనీలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేడుకలను ఘనంగా చేపట్టారు. వేకువ జామున 4 గంటల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్తర ద్వార దర్శనం చేసుకు



న్నారు. స్వామివారికి తులసి మాలలు, ప్రసాదాలు, పండ్లు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు .భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# మైనార్టీ గురుకులం లో విద్యార్థులకు స్నేహిత పై అవగాహన:

<u>తిమ్మాపూర్, ప్రభాత వార్త :</u>

మండల కేంద్రం లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్నేహిత 2 అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి




సరస్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పాఠశాలలో రక్షణ, భద్రత, బాలబాలికల చట్టాలపై స్నేహిత కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించి వారిలో ధైర్యం, భరోసా నింపడమే ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొనే వేధింపులు , భయాలు పాఠశాలలో ఉన్న ఏవైనా సమస్యలు ధైర్యంగా తమ ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులకు ముఖ్యంగా చదువు తో పాటు క్రమ శిక్షణ కూడా చాల అవసరం అని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. స్మార్ట్ ఫోన్ వినియోగం తగ్గించాలని దానికి బదులుగా చదువు పై ఆసక్తి కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ , సీడీపీఓ శ్రీలత, వైద్యాధికారి జువేరియా, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా సరఫరా నిరంతరం పర్యవేక్షించాలి

### నిల్వల నివేదిక సమర్పించాలి రైతులకు ఇబ్బందులు రానివ్వద్దు

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

<u>కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:</u>

జిల్లాలోనీ మండల,క్లస్టర్ స్థాయిలో వ్యవసాయ అధికారులు ప్రతిరోజు యూరియా సరఫరాపై పర్యవేక్షి ంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల వ్యవసాయ అధికారులు, ప్రాథమిక సహకార సంఘాల అధికారులతో యూరియా నిల్వలు, సరఫరా, వ్యవసాయ శాఖ కేంద్ర ప్రభుత్వ పథకాలు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి మండలంలోని ప్రైవేటు డీలర్లు, మార్క్ ఫెడ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల గోదాముల్లో నిల్వలను, భవిష్యత్తు అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4246 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ప్రస్తుత అవసరానికి యూరియా నిల్వలు సరిపోతాయన్నారు. కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు యూరియా సరఫరాలో ఇబ్బందులు ఎదురైతే సంబంధిత వ్యవసాయ అధికారికి తెలియజేయాలని అన్నారు. రైతులు యూరియా సరఫరాలో ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే మండల, క్లస్టర్ వ్యవసాయ అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజు ఎరువుల నిల్వలు, అమ్మకాల వివరాలు జిల్లా కేంద్రానికి తెలియజేయాలన్నారు. పీఎం సమ్మాన్, ఫసల్ బీమా, పీఎం కిసాన్ యోజన, కృషి విజ్ఞాన కేంద్రం, ధాన్యం కొనుగోలు తదితర అంశాలు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షి ంచారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్షి ్మ, మండల వ్యవసాయ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బాధ్యులు, మార్కెటింగ్, అధికారులు పాల్గొన్నారు.






# జాతీయస్థాయిలో సత్తా చాటిన పారమిత విద్యార్థులు

<u>కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:</u>

ఇటీవల ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ నిర్వహించిన జాతీయ స్థాయి భౌతిక శాస్త్ర పరీక్ష (ఎన్.ఎస్.ఇ.పి) పోటీలలో పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 10 వతరగతి చదువుతున్న చవట వెంకట మోక్షి త్, గంప సహస్రలు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి హోమీ



భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ వారు ఫిబ్రవరి లో నిర్వహించే ఐ.ఎన్.పి.హెచ్.ఒ-2026 (ఇండియన్ నేషనల్ ఫిజిక్స్ ఒలింపియాడ్ ) కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి దాదాపు 12,000 మంది విద్యార్థులు పాల్గొనగా కేవలం 18 మంది విద్యార్థులు మాత్రమే అర్హత సాధించగా, అందులో ఇద్దరు పారమిత పాఠశాల విద్యార్థులు కావడం గమనార్హం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయిలో అత్యు త్తమ ప్రతిభను కనబరిచి ఐ.ఎన్.పి.హెచ్.ఒ-2026 కు అర్హత సాధించిన విద్యార్థులను, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావు, సమన్వయ కర్తలు నాగరాజు, రాము లు ప్రత్యేకంగా అభినందించారు.

# ముక్కోటి ఏకాదశి వేడుకలు...

<u>తిమ్మాపూర్, ప్రభాత వార్త:</u>

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు ఆలయాల బాట పట్టారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంకు చేరుకున్న భక్తులు ఉత్తర ద్వారం నుండి ఆలయంలోనికి ప్రవేశించి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులను ఉద్ధరించడానికి స్వామి వారిని మోహినీ అవతారంలో అలంకరణ చేయగా భక్తులు మొక్కుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైష్ణవ ఆలయాలు భక్తులతో నిండుకున్నాయి. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని శ్రీ పద్మావతి సహిత వెంకటేశ్వర స్వామి ఆలయంతోపాటు మృత్యుంజయ ఆలయం, తాపాల లక్షీ ్మనృసింహాస్వామి ఆలయం, అయ్యప్ప ఆలయం భక్తులతో కిటకిటలాడినాయి. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శన ప్రవేశాన్ని వేకువ జామున మొదలుపెట్టారు. సప్త ద్వారాలను దాటుకున్న భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుని ఎదురుగా మోహినీ అవతారంలో ఉన్న స్వామి వారిని దర్శించుకుని గోత్ర నామాలను ఉచ్చరిస్తూ అర్చనలు చేయించుకున్నారు. ఆలయంలో వైకుంఠ నాథుడిని పాలకడిలో పవలించినట్లు అలంకరించగా భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన వెంకటాచార్యులు, అర్చకులు శ్రీకాంతాచార్యులు, కిరణ్ కుమారాచార్యులు, విశ్వక్సేనచార్యులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ కమిటీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రతినిధులు రవీంధర్ రెడ్డి, పోలు కిషన్, వెంకటేశ్వర్ రావు, శ్రీనివాస్, మామిడి రమేష్, వొంటెల ప్రసాద రెడ్డి, వెంకట్ రెడ్డి, గంగారపు రమేష్, బట్టు కరుణాకర్ భక్తులకు ఏర్పాట్లను ఘనంగా చేశారు. మానస ఈవెంట్స్ కు చెందిన కాసు మధు, మానస, ఆనందచారి, డాక్టర్ తిరుమల, స్వప్న, మాలతి బృంధం వెంకటేశ్వర స్వామి వారిని కీర్తిస్తూ చేసిన చక్కటి సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. భఖ్తులు పెద్ద సంక్యలో హాజరై విజయవంతం చేశారు. స్వామి వారిని ఆలయ కమిటీ చైర్మన్, రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ తోపాటు జేఏసీ ప్రధాన కార్యదర్శి, టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస రావు, టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ బగరి శ్యాం, కోశాధికారి మందాడి ఉపేందర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మడిపల్లి ఖాళీ చరణ్, సెక్రటరీ ఎడ్ల అరవింద్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస రెడ్డడి తదితరులు పాల్గొన్నారు.






# గొర్రెలుమేకలకు నట్టల నివారణ మందు పంపిణీ

<u>తిమ్మాపూర్: ప్రభాత వార్త:</u>

మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమాన్ని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఉపసర్పంచ్ కిషోర్, మండల పశువైద్యాధికారి డాక్టర్ మోనిక, వార్డు సభ్యులు గుంటి రామచంద్రం, పోరండ్ల సబ్‌సెంటర్ అధికారి కమలాకర్, గోదెరా కుమార్, పశువైద్య సిబ్బంది, గొర్రెల కాపర్లు కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమం గ్రామంలో పశుసంరక్షణకు మేలు చేసేదిగా మారిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# రంగవల్లుల పోటీల పోస్టర్ ఆవిష్కరణ

<u>కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:</u>

కరీంనగర్ కళాభారతి లో జనవరి 2న ఉదయం 10 గంటలకు



రంగవల్లుల పోటీలు నిర్వహించనున్నట్లు అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు పోతుగంటి సుజాత రెడ్డి ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన రంగవల్లుపోస్టర్‌ను కరీంనగర్ ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మంగళవారం ఆవిష్కరించిన్నట్లు పేర్కొన్నారు. మహిళలలోని సృజనాత్మకతను ప్రోత్సహించడమే లక్ష ్యంగా ఈ రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నామని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### -- వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వీణవంక మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని డిసెంబర్ 31 రాత్రి ప్రత్యేక ఆంక్షలు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, వాహనాలను తక్షణమే సీజ్ చేస్తామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల్లో డీజేల వినియోగంపై పూర్తి నిషేధం విధించినట్లు తెలిపారు. ధ్వని కాలుష్యానికి సంబంధించిన ఫిర్యాదులు అందితే బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఇబ్బందులు ఎదురైన వారు వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో బాణాసంచా పేల్చడం నిషిద్ధమని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ వినియోగం, సరఫరా వంటి అక్రమాలకు పాల్పడితే జైలుశిక్ష తప్పదని స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకోవాలి గానీ, తమతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించకూడదని, మద్యం మత్తులో వాహనాలు నడిపి అమాయకుల ప్రాణాలు తీయవద్దని. పోలీసులకు సహకరించి, ప్రశాంతమైన వాతావరణంలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకండి అని అన్నారు.



# కొద్ది రోజుల్లో హుజురాబాద్‌కు పెద్దపీట..

### ఏడుకొండల సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో నిత్యం ప్రజాసంక్షేమ కార్యక్రమాలలో తలామునకలు అవుతూ బిజీ బిజిగా 24గంటలను 24నమిషాలుగా మార్చుకుని రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. అద్యాత్మికత మనస్సు నిండ నింపుకుని ముక్కోటి ఏకదాశి పర్వదినం సందర్బంగా కలియుగ ప్రత్యేక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వారం దర్శించుకునేందుకు సోమవారం రాత్రి ఆంద్రప్రదేశ్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానంకు వెళ్లిన ముఖ్యమంత్రికి, తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ సందానకర్త టిపిసిసి ఎస్సి సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ మంగళవారం ఉదయం తిరుమల కొండపై ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకుని ఏకదశి శుభాకాంక్షలు తెలిపి, పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానం చేసి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అందజేసారు. ఈ సందర్బంగా దొంత రమేష్ రాష్ట్ర రేవంత్ రెడ్డి దృష్టికి హుజురాబాద్ నియోజకవర్గంలో రెండు సంవత్సరాలుగా జరిగిన సంక్షేమ కార్యక్రమాలతో పాటు కాంగ్రెస్ పార్టీ పరంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల నేతలు నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు సారథ్యంలో కలిసికట్టుగా పనిచేస్తున్నామని, ఇక్కడ పార్టీ బలపడిందని, ఒకరిద్దరు నేతల వల్ల ప్రణవ్‌కు అటంకాలు సృష్టిస్తున్నారని, వారిని కట్టడి చేయవల్సిన అవసరం ఎంతైన ఉందని దొంత రమేష్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొద్ది రోజుల్లో హుజురాబాద్‌కు పెద్దపీట వేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరుమల కొండపై ఉన్న ఏడుకొండల సాక్షిగా హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కొద్దిరోజుల్లో నియామకం కాబోతున్న పలు రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ చైర్మన్‌లలో కరీంనగర్ జిల్లాకు ఒకటి, రెండు పదవులు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. హుజురాబాద్ నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ పదవి దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీల రాజకీయ ఆదిపత్యపోరును అధిగమించేందుకు నియోజకవర్గానికి చెందిన బలమైన వ్యక్తి కార్పోరేషన్ పదవి దక్కే అవకాశం ఉన్నట్లు ముఖ్యమంత్రి మాటల్లో స్పష్టం అయింది. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి ఆ మహావిష్ణువు ఆశీస్సులతో కలియుగ ప్రత్యేక్ష దైవం శ్రీ వెంకటేశ్వర దీవెనలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని తాను భగవంతున్ని కోరుకున్నట్లు రాష్ట్ర ప్రజలకు ఏకదశి శుభాకాంక్షలు తెలిపారు.



# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

ధనుర్మాసంలో హిందువులు ఏకాదశి రోజున జరుపుకునే వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా అలంకరింపజేశారు. విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అలంకరించారు. పండుగ సందర్భంగా పల్లకిలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించడానికి ప్రత్యేకంగా తయారు చేశారు. మంగళవారం తెల్లవారుజామున వైకుంఠ ఏకాదశి వేడుకలను వేద పండితులు శ్రీధరా చార్యులు, వామనా చార్యులు, సంజయా చార్యులు, సంతోషాచార్యులు, నిఖిలాచార్యులు, సూదర్శనా చార్యులు సాంప్రదాయ బద్ధంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను అందంగాలంకరింపజేసిన పల్లకిపై దేవాలయం చుట్టూ భక్తులు తమ భుజాలపై మోస్తూ జై శ్రీమన్నారాయణ అని అంటూ భక్తి పారవశ్యంతో ముందుకు సాగారు. అనంతరం భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజల్లో హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పిబి. కిరణ్ కుమార్ పాల్గొని పూజలు నిర్వహించారు. స్వామివారి పల్లకిని మోశారు. వైకుంఠ ఏకాదశి వేడుకల కోసం దేవాలయంలో ప్రత్యేకంగా స్వామివారిని వైకుంఠంలో శేష శయన తల్పం పై పడుకునే విధంగా అలంకరించారు. ఈ అలంకరణ కు భక్తులు పారవశ్యంతో నిజంగా వైకుంఠాన్ని తలపించే విధంగా ఉందని భావించారు. వైకుంఠ దర్శనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు. ఈ కార్యక్రమంలో సీతారామ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ క్యాస చక్రధర్, కమిటీ సభ్యులు శ్రీహరి, మహాదేవ్, శ్రావణ్, శ్రీనివాస్, వికాస తరంగిణి అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, బుర్ర నటరాజ్, చైతన్య, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

-- కేసి క్యాంపులో...

హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున వైకుంఠ ఏకాదశి వేడుకలు సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితులు నంద కిషోర్ ఆచార్యులు వైకుంఠ ఏకాదశి పర్వదినం యొక్క విశేషాలను భక్తులకు వివరించారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం వల్ల జరిగే ఫలితాలను వివరిస్తుండగా భక్తులు పారవశ్యంతో జై శ్రీమన్నారాయణ అంటూ నినాదాలు చేశారు.





# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం

## సీపీ గౌస్ ఆలం

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

పెండింగ్ కేసుల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని సీపీ గౌస్ ఆలం అధికారులకు సూచించారు. మంగళవారం కమిషనరేట్ కేంద్రంలో నెలవారీ నేర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు అందరూ తమ పరిధిలోని పెండింగ్ కేసుల డైరీలను సమర్పించి, కేసుల పురోగతిని వివరించారు. కమీషనరేట్ లోని శాంతిభద్రతలు, పెండింగ్ కేసుల దర్యాప్తు, రాబోయే నూతన సంవత్సర వేడుకల భద్రతా ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. 2024 వరకు పెండింగ్‌లో ఉన్న పాత కేసులు ఈ ఏడాది నమోదైన తీవ్రమైన నేరాల ప్రస్తుత స్థితిగతులను సమీక్షించారు. ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను, సీపీ ఆదేశించారు. సైబర్ క్రైమ్ రిపోర్టింగ్, ఖీసీఐఆర్ఖీ పోర్టల్ వినియోగం , సీసీటీవీ కెమెరాల జియోట్యాగింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల నుండి వచ్చే ఆన్‌లైన్ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సీపీ అధికారులకు సూచించారు. ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద డ్రగ్స్ నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా, పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. డిసెంబర్ 31న నిర్వహించే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ప్రజావాణి, పోలీస్ కమిషనరేట్ ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్ , అదనపు డీసీపీలు వెంకట రమణ, భీంరావు , ఏసీపీలు శ్రీనివాస్ , మాధవి , విజయకుమార్ , వెంకటస్వామి , సతీష్ కుమార్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.





# హుజూరాబాద్ వార్త



# హుజురాబాద్ లో స్నేహిత - 2 కార్యక్రమం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర సెకండరీ పాఠశాలలలో స్నేహిత - 2 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జరీనా డాక్టర్ తులసీదాస్ లు మాట్లాడుతూ కిశోర బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే అంశాలపై అవగాహన ఉండాలని అన్నారు. బాల్య వివాహాల వల్ల జరుగుతున్న నష్టాలు తెలుసుకోవాలని, వివాహ కనీస వయస్సు కన్నా ముందు వివాహం చేసుకోరాదని అన్నారు. బాలురు చెడు అలవాట్లకు బానిస కారాదని, వాటిని మొదటి సారే నో చెప్పాలని అన్నారు. పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేశామని, మీకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అందులో చీటీ వేయాలని, రాసిన వారి విషయాలు రహస్యంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఏసిడిపిఓ ప్రవళిక, ఏఎస్ఐ కమల, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ విజేందర్ రెడ్డి, ఏఈఓ నిఖిల్ కుమార్, హెచ్ఎం సమ్మిరెడ్డి, సూపర్ వైజర్ రమ్య రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సత్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.




# కమలాపూర్‌లో ముక్కోటి ఏకాదశి వేడుకల సందడి

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మండలంలోని దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తుల తాకిడి అధికంగా కనిపించింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఉత్తర ద్వారం తెరవగా, భక్తులు ఉత్తర ద్వారం గుండా క్యూలైన్‌లో నిలబడి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఉదయం నుంచే భక్తుల రాక కొనసాగడంతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. మండలంలోని ఇతర గ్రామాల్లోని దేవాలయాల్లోనూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాల్లో గృహాలన్ని పండుగ శోభతో ముస్తాబయ్యాయి. ఎక్కడ చూసినా భక్తి వాతావరణం నెలకొనగా, ముక్కోటి ఏకాదశి వేడుకలు భక్తుల ఆనందోత్సాహాల మధ్య సాగాయి. వేడుకల సందర్భంగా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్నదానం, పానీయాలు అందజేయడం జరిగింది. ముక్కోటి ఏకాదశి వేడుకలు సందర్భంగా మండలంలోని దేవాలయాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు, అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



# రాముని గుండాల కొండపై ముక్కోటి మహోత్సవాల సందడి

## -స్వయంభూ వేంకటేశ్వరుని సన్నిధిలో వెల్లివిరిసిన భక్తి వైభవం

గోదావరిఖని, ప్రభాతవార్త:

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రామగుండం రాముని గుండాల కొండపై స్వయంభువుగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధి భక్తుల జయజయ ధ్వానాలతో మార్మోగింది. ద్వాదశాబ్ద ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించగా, కొండంత భక్తి హృదయాల్లో నిండిది. ఉదయాన్నే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకుని పుణ్యఫలాన్ని పొందారు. ఆలయ ప్రాంగణం అంతా గోవిందా.. గోవిందా.. నామస్మరణతో దివ్య లోకాన్ని తలపించింది. నరేష్ అచార్యుల ఆధ్వర్యంలో ఏడుగురు వేద పండితులు వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కళ్యాణోత్సవంలో 18 జంటలు పాల్గొని దివ్య ఆశీస్సులు పొందడం విశేషం. కళ్యాణ మహోత్సవం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయగా, భక్తి సేవలో సేవా భావం ప్రతిబింబించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం, తాగునీరు, ప్రసాదం తదితర సౌకర్యాలను సమర్థంగా ఏర్పాటు చేశారు. ఈ



సందర్భంగా శ్రీవారి సేవ కోలాటం సభ్యులు నిర్వహించిన కోలాటాలు, భజనలు, కీర్తనలు భక్తుల హృదయాలను కదిలించాయి. సంగీతం, నృత్యం, నామస్మరణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వెలుగులతో కళకళలాడింది. ఈ మహోత్సవ కార్యక్రమంలో రామగుండం ఎస్.ఐ. సంధ్య, ఆలయ కమిటీ సభ్యులు రవీందర్, మేడి తిరుపతి, కట్కూరి నరేష్ గౌడ్, శివప్రసాద్, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, గంగాధర్, లింగయ్య, మల్లేష్‌లతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి రోజున స్వయంభూ వేంకటేశ్వరుని దర్శనం చేసుకోవడం అపార పుణ్యఫలాన్ని ఇస్తుందన్న నమ్మకంతో భక్తులు తరలిరాగా.. రాముని గుండాల కొండ మరోసారి భక్తి పర్వతంగా నిలిచింది.

# తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలు డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు దూరంగా ఉండాలని పలు సూచనలు చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి ప్రమాదాల నివారణ, అక్రమ సిట్టింగులు, బహిరంగంగా మద్యం సేవించడం, గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధించడం వంటి సంఘటనలను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణతో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించబడుతుందన్నారు. ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలను అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు పొందాలన్నారు. కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలకు అనుమతి ఉండదని, అలాగే వేడుకల ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, సెక్యూరిటీ సిబ్బంది నియామకం తప్పనిసరి అని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్కెస్ట్రా, డీజేలు, మైకుల వినియోగం, బాణసంచా పూర్తిగా నిషేధించబడిందన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లు ప్రభుత్వము అనుమతించిన సమయపాలనను తప్పనిసరిగా పాటించాలన్నారు. డిసెంబర్ 31 రాత్రి 10 గంటల నుండి నిర్వహించే స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం సేవించి నిర్లక్ష్యంగా, వేగంగా వాహనాలు నడిపిన వారిని అదుపులోకి తీసుకొని వాహనాలు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం, బైండ్ఓవర్ వంటి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని

# సింగరేణి గుర్తింపు సంఘంగా ఏఐటియుసి విఫలం

## -కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం
## -ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి గుర్తింపు సంఘంగా ఏఐటియుసి గెలిచిన రెండేళ్లలో ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా విఫలమైందని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. మంగళవారం కాలనీలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో నిలిచిపోయిన మెడికల్ బోర్డ్‌ను వెంటనే పునరుద్ధరించాలన్నారు. సింగరేణి కార్మికులందరికీ సొంత ఇల్లు కల నెరవేర్చే దిశగా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అపరిష్కృతంగా ఉన్న మారుపేరుల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. సింగరేణి సంస్థను అప్పుల ఊబిలోకి నెట్టి, కార్మికులను వంచించిన మాజీ మంత్రి




హరీశ్ రావు సంస్థ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని తీవ్రంగా విమర్శించారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలోని వైఫల్యాలను ఎండగట్టారు. సింగరేణి ప్రైవేటీకరణ పదేండ్ల క్రితమే జరిగిందని, అప్పటి టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవితను అడిగితే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. ఈ సమావేశంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, కొత్త సత్యనారాయణ రెడ్డి, ఎండి అక్రమ్, కొంగర రవీందర్, నాచగోని దశరథం గౌడ్, ఆకుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్, ఉప సర్పంచులకు ఘన సన్మానం

జూలపల్లి, ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జూలపల్లి మండలం కొనరావుపేట గ్రామానికి చెందిన నల్ల నరేందర్ రెడ్డి సర్పంచ్ గా, జూలపల్లి గ్రామ ఉపసర్పంచ్ గా కోప్పుల మహేష్ ఎన్నికైన సందర్భంగా వారి చిన్న నాటి మిత్రులు వారిని కలిసి ఆత్మీయంగా పలకరించి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లెత్తుల సంతోష్, నిట్టు స్వామి, బొమ్మనవేణి సతీష్, ఆవుల రాజు, చుక్క స్వామి, బండారి సంపత్, గోడిసెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## ఉపాధి హామీ చట్ట సవరణకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు

-కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:




మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సవరణలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్ అన్నారు. పెద్దపల్లి శాంతినగర్‌లో కెవిపిఎస్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేసేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కేంద్రం చేస్తున్న కుట్రలను రైతు కూలీలు, దళితులు, గిరిజనులు తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. అన్ని సామాజిక సంఘాలు ఐక్యంగా ఉపాధి హామీ చట్ట రద్దుపై ఐక్య పోరాటాలు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్, జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రవణ్, నాయకులు సూరజ్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

ఎస్ఐ వెంకటేష్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని స్థానిక ఎస్సై వెంకటేష్ అన్నారు సందర్భంగా మాట్లాడుతూనూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండలంలో శాంతి భద్రతలు భంగం కలగకుండా ఉండేందుకు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్: మద్యం సేవించి వాహనం నడిపితే వాహనం సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానా కేసు నమోదు చేస్తామని ..మండలంలోని పెగడపల్లి, కూనారం, మొట్లపల్లి క్రాస్ రోడ్, గంగారం ఎక్స్ రోడ్ , కాల్వ శ్రీరాంపూర్ గ్రామాలలో చెక్ పోస్ట్ పెట్టి స్పెషల్ టీమ్స్ తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్‌లు, అతివేగంగా వాహనాలు నడపడం, సైలెన్సర్లు తొలగించి శబ్దం చేయడం నిషేధం. అన్నారుబహిరంగంగా మద్యం సేవించడం డీజే సౌండ్ సిస్టం అనుమతులు లేవని ఆయన తెలిపారు పోలీసులఅనుమతి లేకుండా బహిర్గతంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించరాదని ఆయన తెలిపారు నియమ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు

## ఎరువుల దుకాణ దారులు నిబంధనలు పాటించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

మండలంలోని ఎరువుల దుకాణ దారులు నిబంధనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారిని పైడి తల్లి అన్నారు. మండలంలోని కాట్నపల్లి రైతు వేదికలో ఫెర్టిలైజర్ డీలర్స్, సొసైటీ సీఈవో లతో సమావేశం నిర్వహించారు. ఎరువుల అమ్మకం దారులు విధిగా ఎరువుల దుకాణం వద్ద స్టాక్ బోర్డు, ధరల పట్టికను పెట్టాలని, యూరియా నిల్వలు ఇబ్బంది కలుగకుండా పంపిణీ చెయ్యాలన్నారు. ఫెర్టిలైజర్ బుకింగ్ ఆప్ లో యూరియా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే ఈ పాస్ లో ఎంటర్ చేసి యూరియా అమ్మాలనీ, అమ్మిన తర్వాత స్టాక్ రిజిస్టర్లో ఎంట్రీ చేసి రసీదు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, ఫెర్టిలైజర్ డీలర్స్ పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

# వెదురుగట్ట పరిసర ప్రాంతాలలో పెద్దపులి సంచారం

**మామిడి తోటలో అడుగులు గుర్తింపు**

**ఆందోళన చెందుతున్న రైతులు ప్రజలు**

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామ సమీపంలో పెద్దపులి సంచరించినట్లు తెలిసింది ఈ మేరకు అటవీశాఖ అధికారులు కూడా అడుగులను సేకరించి నిర్ధారణ కోసం ల్యాబ్ కు పంపించినట్లు అత్యంత విశ్వాసనీయ సమాచారం చొప్పదండి మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామానికి చెందిన చిలుక దుర్గయ్య ఆవు వెదురుగట్ట శివారులో గల సుల్తానాపూర్ కాలువ వద్ద మృతి చెందింది దానిని పెద్దపులి చంపి ఉంటుందని అనుమానాలు తలెత్తాయి ఈ నేపథ్యంలో అడవి శాఖ అధికారులు ఆ ప్రాంతంతో పాటు చుట్టుపక్క గ్రామాలలో సంచరించి ఆనవాలు సేకరించినట్లు తెలిసింది



వెదురుగట్ట పక్క గ్రామమైన బాదురుఖాన్ పేట లో ఉన్న ఒక మామిడి తోట మొక్కజొన్నలో పెద్దపులి అడుగులను గుర్తించినట్లు సమాచారం. చర్లబూత్కూర్ కొండాపూర్ ఐత్రాజ్ పల్లి చామనపల్లి బహదూర్ ఖాన్ పేట ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిసింది పెద్దపులి అడుగుల ఆనవాళ్లను అటవీ శాఖ అధికారులు గుర్తించడంతో ఎదురుగట్ట గ్రామంతో పాటు చుట్టుపక్క గ్రామంలో ఉన్న ప్రజలు రైతులు ఆందోళన చెందుతున్నారు నిత్యము వ్యవసాయ పనుల కోసం రాత్రి వేళల్లో పొలం పనులకు వెళుతూ ఉంటామని ఆ సందర్భంలో పెద్దపులి తారసపడితే ఎట్లా అని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ అధికారులు పెద్దపులిని సత్వరమే పట్టుకున్న ప్రయత్నం చేయాలని పలువురు రైతులు ప్రజలు కోరుతున్నారు అధికారులు మాత్రం పలు ప్రాంతాలను సంచరిస్తూ మరిన్ని వివరాలను సేకరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అధికారికంగా అటవీశాఖ అధికారులు అవి పులి అడుగులేనా కాదా అని అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉంది సోషల్ మీడియాలో మాత్రం ఈవార్త దావనల వ్యాపిస్తుంది ఇదిలా ఉండగా అటవీశాఖ అధికారులు మాత్రం ధ్రువీకరించినట్లు విశ్వాసనీయ సమాచారం

## శివాకేశవ ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణములోనిశివకేశవ ఆలయంలో ఉదయం 5.15గ.ని.లకు వివేకానంద యూత్ క్లబ్ నిర్వహణ లో ఆలయ అర్చకులు జనగామ సత్యనారాయణ, సింహాచలం ప్రభాకారవార్యులు,మురళీవార్యులు రాఘవులు సమక్షన లో ఉత్తర ద్వారా దర్శనం పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం శివకేశవ స్వాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ప్రముఖ వ్యాపారవేత్త పూసాల భూమేశ్వసంత దంపతులు పుస్తెమట్టెలు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. శివకేశవ స్వాముల దర్శనానికి భక్తులు పోటెత్తారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గుర్రం నీరజ భూమ్ రెడ్డి వివేకానంద యూత్,క్రబ్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశం, సెక్రటరీ ఐట్ల మల్లేశం, కోశాధికారి సిరిపురం తిరుపతి, దూస రాము, తాటిపెల్లి అంజయ్య, మామిడాల నిరంజన్, బలిజ మల్లిఖార్జున్,పూసాల భూమేశ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల లోవ్యక్తి మిస్సింగ్; కేసు నమోదు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రానికి చెందిన సిరికొండ మల్లేశం (50) అనే వ్యక్తి ఈ నెల 29న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని, అతని సెల్ ఫోను ఇంట్లో పెట్టి బయటకు వెళ్లి పోయినాడని , అతని ఆచూకీ కై ఎంత వెతికినా దొరకలేదని సదరు వ్యక్తి కూతురు సంధ్య మంగళవారం మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేసింది, కాగా మల్లేశం ఇంటి నుండి వెళ్లేటప్పుడు ఆరెంజ్ కలర్ షర్టు కాకి కలరు స్వెటర్ నివి బ్లూ నైట్ ప్యాంటు తో ఉన్నాడని, ఆచూకీ తెలిసినవారు పోలీసులకు తెలపాలని , వ్యక్తి అదృశ్యంపై ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

## పేకాట రాయుల్ల పట్టివేత

గంగాధర,ప్రభాత వార్త :



మండలంలోని గర్శకుర్తి గ్రామ శివారులో మామిడి తోట లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు గర్శకుర్తి గ్రామ శివారులోని మామిడి తోటలో రైడ్ చేయగా ఏడుగురు పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించడం జరిగింది గర్శకుర్తి గ్రామానికి చెందిన దూస భాస్కర్,చిన్నాద మధు,పుల్కమ్ కరుణాకర్,కమటం శ్రీధర్ తాడిజెరికి చెందిన బచ్చు తిరుపతి,రామిడి జనర్ధన్,ఆచంపెల్లి గ్రామానికి చెందిన రేకుల శ్రీనివాస్ రెడ్డి,వీరి దగ్గర నుండి పేకాట ముక్కలు 14050/రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగింది ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్ ఐ.బి వంశీ కృష్ణ తెలిపారు

## దేశాయిపేటలో పౌరహక్కుల దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని దేశాయిపేట గ్రామంలో పౌర హక్కుల దినోత్స వం నిర్వహించారు ఈ మేరకు గ్రామంలోని అంబేద్కర్ భవనంలో అధికారులు సమావేశమై పౌర హక్కులదినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాలరావు మాట్లాడుతూ సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపాలని సూచించారు దళితులంతా ఆర్థికంగా ఎదిగేందుకు అన్ని వర్గాలు సహకరించాలని సూచించారు ప్రతి ఒక్కరు విద్యారంగంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్లకొండ తిరుమల కొమురయ్య ఉప సర్పంచ్ సింగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఏఎస్ఐ సమ్మయ్య గ్రామ పంచాయతీ కార్యదర్శి మునిగాల సాయి కృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెరుమండ్ల రవి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రహీం షెడ్యూల్ కులాల సమీకృత వసతి గృహ సంక్షేమ అధికారి సత్యనారాయణ అంబేద్కర్ సంఘం నాయకులు కొంపల్లి శంకరయ్య చంటి శారదా బాబు కాశీపాక గంగ స్వామి పలువురు దళిత సంఘ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనను ఉల్లంఘిస్తే కేసులు

**మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్**



మల్యాల, ప్రభాతవార్త

మండలంలో 2026 న్యూ ఇయర్ సందర్భంగా 31 డిసెంబర్ ముగింపు వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ కోరారు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రోడ్లపై కేక్ కటింగ్, డిజె సౌండ్స్, మద్యంతో చిందులు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, కొత్త సంవత్సరానికి స్వాగతం పలికే సంప్రదాయాన్ని ప్రశాంతంగా జరుపు కోవాలని పోలీసులకు సహకరించాలని కోరారు,

## ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

**నినిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై నరేష్ రెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త,



ఆంగ్లమాన సంవత్సర ముగింపు వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని ఎస్సై నరేష్ రెడ్డి హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు కేసులు నమోదు చేస్తామని తెలిపారు డ్రంక్ అండ్ డ్రైవ్ ఉంటుందని రోడ్ల పైన ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు రోడ్లమీద కేక్ కటింగ్ లు డీజే లు పెడితే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు పోలీస్ గెస్ట్ ముమ్మ రంగా ఉంటుందని తెలిపారు మద్యం సేవించి వాహనాలను నడిపితే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు మండలంలోని ప్రజలు యువత అందరూ సహకరించాలని కోరారు

## సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వినతి

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ కోరారు ఈ మేరకు బిజెపి నాయకులతో కలిసి మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజుకు వినతి పత్రాన్ని అందజేశారు సెంటర్ లైటింగ్ పనులు మధ్యంతరంగా నిలిచిపోయాయని రాత్రి వేళల్లో వీధిలైట్లు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పోస్టుమార్టం గది ని చుట్టుపక్కల వారు భయాందోళనచెందకుండా నిర్మించాలని కోరారు. జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్,జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండేటి శివ శంకర్,సీనియర్ నాయకులు నంగ నరేష్,జిట్ట కుమార్,చల్ల అనూష్,జాగిరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## జ్ఞాన సరస్వతి ఆలయంలో మీనాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో కరీంనగర్ నగరంలోని మీనాక్షి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం రూపొందించిన క్యాలెండర్లు ఆవిష్కరించారు ఈ మేరకు తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంబోధి శేఖర్ ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ ట్రస్ట్ రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి గుర్రం ఆనంద రెడ్డి తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్యాలండర్ మానవ దైనందిన జీవితంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు కరీంనగర్ నగరంలోని మీనాక్షి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అందిస్తున్న సేవలను అభినందించారు ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ రవికుమార్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ సదానందం ఆస్పత్రి ఇన్చార్జి ఎడ్ల కిషోర్, దూస రాము వ్యాపారవేత్త మల్లారపు రాములు గుర్రం జనార్దన్ రెడ్డి శ్రీ భాష్యం శరణ్ ప్రియ గో సంరక్షకులు కైరి మల్లేశం పలువురు భక్తులు పాల్గొన్నారు

## నూతన కార్యవర్గం ఎన్నిక

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర డప్పు కళాకారుల నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు ఈ మేరకు సంఘ సభ్యు లందరూ సమావేశమై ఎగ్రగీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు దాసరి వెంకటేష్ ఉపాధ్యక్షులు గజ్జల లక్ష్మణ్ కోశాధికారిగా కొమ్ము సంపత్ సహాయ కోశాధికారి గా పెద్దెల్లి ప్రశాంత్ కొలపురి కార్తీక్ కొలపురి హరీష్ బాబు తదితరు ఎన్నికయ్యారుపాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

రుద్రంగి ప్రభాత వార్త:
వైకుంఠ ఏకాదశి సందర్భంగా రుద్రంగి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉత్తర ద్వారం నుంచి ఆలయ ప్రవేశం కోసం భక్త జనం బారులు తీరారు. గోవిందా గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగాణం మార్మోగాయి. వేకువ జామునే ఆలయ వైకుంఠ ద్వారాం తెరుచుకోవడంతో భక్తులతో కిక్కిరిసిపోయాయి. అంతకుముందు మూల విరాట్ కు అర్చకులు పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం వైకుంఠ ద్వారాలను అర్చకులు తెరిచారు. వైకుంఠ ఏకాదశి సందర్భముగా ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. నియోజకవర్గ ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో, పాడిపంటలు సంవృద్ధిగా పండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే భక్తులకు ముక్కోటి ఏకాదశి శుభకాంక్షలు తెలియజేసారు. ఆలయ చెర్మెన్ సామ మోహన్ రెడ్డి



భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ఆలయ సిబ్బంది భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. సర్పంచ్ గండి నారాయణ, ప్రజాప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

### -ముక్కోటి ఏకాదశి సందర్భంగా పోటెత్తిన భక్తులు

చందుర్తి ప్రభాత వార్త:
చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహ్లాద పర్వతం పై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి, ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం స్వామివారు ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు, ధనుర్మాస ఉత్సవాలు భాగంగా ప్రతిరోజు వేకువజామున స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, మంగళవారం 15వ పాశురవాన్ని వినిపించారు, మహిళలు వేకువ జామునే ఆలయానికి చేరుకొని కుంకుమ పూజలు నిర్వహించారు, అలాగే సాయంత్రం స్వామి వారి సన్నిధిలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా జనవరి 14వ తేదీన గోదా రంగనాథు ల స్వామి కళ్యాణాన్ని



నిర్వహించడం జరుగుతుందని అర్చకులు శ్రీకాంతాచార్యులు తెలిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిట లాడింది. మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, మర్రిగడ్డ మాజీ సర్పంచ్ నేతి కుంట జలపతి నాయకులు ధర్మపురి శ్రీనివాస్, ఎదురుగట్ల అజయ్ తదితరులు స్వామివారి దర్శించుకున్నారు.

# మల్యాల సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏకాదశి వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు,పాఠశాల విద్యార్థులు గోదాదేవి వేశాధారణ లో ఆకట్టుకున్నారు. చిన్నారులు సంజన, కీర్తన, నిదీక్షల వేషధారణలతో చూపరులను ఆకర్శించారు,విద్యార్థులు, ఉపాధ్యాయులు గోవిందనామా స్మరణలతో పాఠశాల నుండి గ్రామం లో కొలువైన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నాము. ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ చెన్నమనేని రాజేశ్వరరావు,ప్రధానో పాధ్యాయురాలు మమత, ఉపాధ్యాయులు శిరీష, మల్యాల మానస, ఆదిత్య, తోట మానస, సోనీ, శోభారాణి విద్యార్థులు పాల్గొన్నారు

## లింగంపేటలో పౌర హక్కుల దినోత్సవం

**చందుర్తి ప్రభాతవార్త:** పౌరహక్కులపై ప్రతి ఒకరు అవగాహన కలిగి ఉండాలని ఆర్ ఐ శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలం లింగంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలుంటాయన్నారు. భంగం కలిగించినవారు ఎవరైనా సరే శిక్షార్హులవుతారన్నారు. కులవివక్ష, అంటరానితనం, వృద్ధులు, మైనార్టీ, దళిత, వెనుకబడిన, సమాన ఉపాధి హామీ తదితర హక్కుల గురించి వివరించారు. కులమతాలకు అతీతంగా అందరు కలిసి ఉండాలని సూచించారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారికి రాజ్యాంగం హక్కులు కల్పించిందన్నారు. వీటిని అన్నివర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొక్కుల నరేష్,ఉప సర్పంచ్ ఆకుల ఎల్లయ్య, నాయకులు దప్పుల అశోక్, పోలీస్ సిబ్బంది, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన డాక్టర్ చెన్నమనేని వికాస్

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలో పదవి తరగతి విద్యార్థులకు కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మోదీ గిఫ్ట్ పేరుతో సైకిళ్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి బీజేపీ డాక్టర్ చెన్నమనేని వికాస్ పాల్గొని, విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు అండగా నిలవాలన్న లక్ష్యంతోనే కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాదు ప్రతిరోజూ ప్రజల మధ్య ఉండి విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టే నాయకుడు బండి సంజయ్ నేనని డాక్టర్ వికాస్ ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు పాఠశాలలకు సులభంగా చేరుకునేందుకు ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. కరీంనగర్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో బండి సంజయ్ చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయన్నారు. యువత చదువులో రాణించి సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరమేష్, జిల్లా ఉప అధ్యక్షులు బండ మల్లేశం, జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి, ఎంఈఓ కిషన్, ప్రిన్సిపల్ శ్రీకాంత్ రావు, హన్మాజీపేట సర్పంచ్ జంకే మధు, బొల్లారం సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్, వార్డు సభ్యులు, స్థానిక బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

# గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి

### -సర్పంచ్ పోతరాజు భారతి నగేష్

చందుర్తి ప్రభాతవార్త:





గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేస్తామని చందుర్తి మండలం రామన్నపేట గ్రామ సర్పంచ్ పోతరాజు భారతి నగేష్ అన్నారు, గ్రామంలో6, 7వ వార్డులో మట్టి రోడ్డు అధ్వానంగా గుంతతో కూడుకొని ఉండటంతో ఈ కాలనీ ప్రజలకు రహదారి గుండా వెళ్లడం కష్టంగా మారడంతో విషయం తెలుసుకున్న నూతన సర్పంచ్ భారతి రహదారికి మరమ్మత్తులు చేపట్టారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రహదారికి మర మ్మత్తులు చేపట్టిన సర్పంచ్ ని గ్రామస్తుల అభినందించారు,ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ బాసు జి వేణు, మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య, మాజీ ఎంపిటిసి వేల్పుల లాస్య దేవస్వామి, మాజీ ఎంపిటిసి చిలుక పెంటయ్య పెరుక సంఘం అధ్యక్షులు పత్తిపాక మహేష్ సింగిల్ విండో డైరెక్టర్ గుడిసె రమేష్ నాయకులు పత్తిపాక బాలు, పోతరాజు తిరుపతి, నరేష్, తిప్పని సురేష్, వినయ్, కన్నం లక్ష్మణ్ పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఎదురుగట్ల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న డాక్టర్ చెన్నమనేని వికాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ గ్రామీణ మండలం ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామిని బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ దర్శించుకున్నారు. మంగళవారం ఆలయానికి చేరుకున్న ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి చిరు సన్మానం చేశారు. అనంతరం డాక్టర్ వికాస్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి వేళ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని కోరుకుంటూ అందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సన్న రకం వడ్ల బోనస్ సొమ్ము రైతుల ఖాతాలలో జమా

**-ఈ ఏడాది అదనంగా**

**58,697.459 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలో సన్న రకం వడ్ల కు బోనస్ కింద ఇప్పటి వరకు 96 కోట్ల 85 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్ 202526 వరిధాన్యం కొనుగోళ్లలో బాగంగా పెద్దపల్లి జిల్లాలో 333 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, డిసెంబర్ 29.12.2025 నాటికి 272 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు పూర్తీ కావడం జరిగిందని తెలిపారు. మిగిలిన 43 కేంద్రాలలో ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తీ కావడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ,ఇందులో బాగంగా, జిల్లాలో ఇప్పటివరకు 333 కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ ఆదేశాల క్రమము కనీస మద్దతు ధర చెల్లించి, రూపాయలు 834 కోట్లతో, 3,49,118.400 క్వింటాళ్ళ దాన్యము కొనుగోలు చేయడం జరిగింది అన్నారు. ఖరీఫ్202425 లో బాగంగా ఈ తేది నాటికి జిల్లాలో 2,90,420.941 క్వింటాళ్ళ దాన్యమును కొనుగోలు చేయగా, ఈ ఏడాది అదనంగా 58,697.459 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేయడమైనది. ఈ కొనుగోలు చేసిన ధాన్యమును, కొనుగోలు కేంద్రాల నుండి ఎప్పటికప్పుడు రైస్ మిల్లర్లకు తరలించడం జరిగిందని తెలిపారు. నేటి వరకు ప్రభుత్వం ద్వారా, జిల్లాలో కనీస మద్దతు ధర రూపాయలు 822 కోట్ల నిధులను, సన్నరకము ధాన్యము కొనుగోళ్ల బోనస్ విషయమై ప్రభుత్వం ద్వారా 96 కోట్ల 85 లక్షల నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు. సిఎంఆర్ డెలివరి లో బాగంగా, ప్రభుత్వ నిబంధనల క్రమము ఖరీఫ్ 202425 సీజన్ కి సంబంధించి 100శాతంపూర్తి చేయడం జరిగింది, రబీ 202425 సంబంధించి నేటి వరకు 79శాతం ప్రస్తుత ఖరీఫ్ 202526 సీజన్ కి సంబంధించి కూడా సిఎంఆర్ డెలివరి ప్రారంబించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఉద్యోగ విరమణ చేస్తున్న టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు సత్యనారాయణ

**శుభాకాంక్షలు తెలిపిన జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్**

**సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస్ రావు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ఏనుగు సత్యనారాయణ జిల్లా ఎక్సైజ్ అధికారిగా, టి జి ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మరియు జేఏసీ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ పనిచేసి ఈ నెల తో ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా ఈరోజు జగిత్యాల పట్టణ కేంద్రం లో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు ప్రసంగిస్తూ ఏనుగు సత్యనారాయణ ఎక్సైజ్ శాఖ అధికారిగా ఉద్యోగ బాధ్యతలు మరియు టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంఘానికి చేసిన సేవలను కొనియాడుతూ వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ కరీంనగర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్, టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్, సహధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, కోశాధికారి సహదేవ్ మరియు జగిత్యాల జిల్లా జేఏసీ చైర్మన్ మిర్యాల



నాగేందర్ రెడ్డి, జేఏసీ కన్వీనర్ కందుకూరు రవిబాబు, టిఎన్జీఓ జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, టీజీవో జిల్లా కార్యదర్శి మామిడి రమేష్, టీజీవో కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాళీ చరణ్, అరవింద్ రెడ్డి, ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండి వకీల్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారులు, జిల్లా నాయకులు మహమూద్, సాహెద్ బాబు, గణేష్, అరిగెల అశోక్, రాజేందర్రెడ్డి, విజేందర్, రవిచంద్ర, రవీందర్, రాజేందర్, రాములు, రాజేశం, సుగుణాకర్, మధుకర్, సునీత్, శ్రీనివాస్, రాజేశం, హకీమ్, మల్లయ్య, జనార్దన్, కుతుబుద్దీన్, మహేష్, కిరణ్, శైలజ, శ్రావణి, విజయలక్ష్మి, నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షురాలు అరుణ, నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సస్యరక్షణ, మామిడి తోటల సంరక్షణపై నిపుణుల సూచనలు

**-కొడిమ్యాల రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ కొడిమ్యాల రైతు వేదికలో పాల్గొని రైతులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా పురుగు మందుల అవశేషాలు, వాటి నివారణ చర్యలు, మామిడి తోటలలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, పశుగ్రసాల సాగుపై శాస్త్రవేత్తలు సమగ్రంగా వివరించారు. పూడూరు రైతు వేదిక నుంచి రాంరెడ్డి అనే రైతు మామిడి తోటల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రశ్నలు అడగగా, నిపుణులు సందేహాలను నివృత్తి చేశారు. రైతులు సూచనలను శ్రద్ధగా విని, అమలు చేయాల్సిన అంశాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, వ్యవసాయ అధికారి పి. జ్యోతి, ఏఈఓలు రాజేష్, శ్రీలత, గ్రీష్మ, తేజస్విని తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి కొడిమ్యాలలోని సింగిల్ విండో కార్యాలయం, ప్రైవేట్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి యూరియా అమ్మకాలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు సరైన ధరలకు అందించాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# దివ్యాంగుల వివాహానికి ఆర్థిక సహాయం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలోని దివ్యంగుల, వయోవృద్దుల,ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ అధ్వర్యంలో జగిత్యాల జిల్లాలోని దివ్యంగుల,వయోవృద్దుల ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ అధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఇప్పటివరకు దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకున్న సందర్భాల్లో మాత్రమే అందజేస్తున్న 1,00,000 రూపాయల వివాహ ప్రోత్సాహకాన్ని ఇకపై ఇద్దరు దివ్యాంగులు పరస్పరం వివాహం చేసుకున్నా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.జీవో నెంబర్ 7 ప్రకారం 2025 మే 19 తరువాత వివాహం చేసుకున్న దివ్యాంగుల జంటలు ఈ వివాహ ప్రోత్సాహకానికి అర్హులని అర్హులైన దరఖాస్తుదారులు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.ఈపాస్. తెలంగాణ.జిఓవి. ఇన్ వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆన్లైన్ దరఖాస్తు పూర్తయ్యాక, అవసరమైన ధృవీకరణ పత్రాలతో పాటు దరఖాస్తు ప్రతిని సంబంధిత స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. అర్హులైన దివ్యాంగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి సిడబ్ల్యూఈ డి, ఎస్సీ శాఖ,కోరారు

# ప్రశాంత వాతావరణంలో ఆనందంగా వేడుకలు జరుపుకోవాలి

**పెద్దపల్లి రూరల్ ఎస్ఐ బుద్ధె మల్లేష్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ప్రశాంత వాతావరణంలో ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని పెద్దపల్లి రూరల్ ఎస్ఐ బుద్ధె మల్లేష్ ప్రజలకు సూచించారు. డిసెంబర్ 31న రాత్రి 10గంటల నుంచి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి రోడ్డుపైకి వాహనంతో వస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రమాదాల నివారణ, అక్రమ సిట్టింగులు, బహిరంగంగా మద్యం సేవించడం, గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధించడం వంటి సంఘటనలను అరికట్టేందుకు పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని హెచ్చరించారు.

# మంథని వార్త

## పేద వైద్య విద్యార్థికి అండగా అమ్మనాన్న చారిటబుల్ ట్రస్ట్

**-డీఎస్పీ ఎదుల్ల కిషోర్ చేతుల మీదుగా స్టడీ మెటిరియల్ అందజేత**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీలో యశ్వంత్ రత్న అనే పేద విద్యార్థి ఎంబిబిఎస్ చదువుతున్నాడు. అతని పేద రికం కారణంగా స్టడీ మెటీరియల్ కోసం ఇబ్బందులు పడుతుండగా వారి తండ్రి అమ్మనాన్న చారిట బుల్ ట్రస్ట్ ను సంప్రదించారు. దీంతో స్పందించిన అమ్మనాన్న చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ కల్వల రాజ్‌కుమార్ అండగా నిలిచారు. డీఎస్పీ ఎదుల్ల కిషోర్ చేతుల మీదుగా వైద్య విద్యార్థి యశ్వంత్ రత్న తండ్రికి స్టడీ మెటీరియల్స్‌ను మంగళవారం అందజేశారు. కాగా నిరుపేద విద్యార్థులకు తమ ట్రస్ట్ అండగా నిలుస్తుందన్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ కల్వల రాజ్‌కుమార్‌ను ఈ సందర్భంగా డీఎస్పీ ఎదుల్ల కిషోర్ అభినం దించారు.

## బాడీ ఫ్రీజర్ రిపేరుకు సహాయం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో జె కె శేఖర్ యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ కంకణాల భారతిజ్యోతి బస్ విజ్ఞప్తి మేరకు పెద్దాపూర్ గ్రామానికి బాడీ ఫ్రీజర్ రిపేరు ఖర్చుల 33000/ వేల రూపాయలు అవుతుందని తెలుపగా వెంటనే స్పందించి బాడీ ఫ్రీజర్ రిపేరు చేయించి మంగళవారం నూతన పాలకవర్గానికి సర్పంచ్ తొగరు శ్రీనివాస్, ఉప సర్పంచ్ జెల్ల కనకయ్య,వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్, బైరా ఎల్లవ్వఎల్లయ్య, కల్లెపల్లి పోచాలు,కల్లేపల్లి స్వామి, కల్లేపల్లి ఉమేందర్,ఎండి షాహిని బేగం పారుక్ కు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జె కె శేఖర్ యాదవ్ మాట్లాడుతూ పెద్దాపూర్ గ్రామానికి తన వంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అలాగే గ్రామంలో నూతన పాలకవర్గం అందరూ కలిసి గ్రామ అభివృద్ధికి తోడ్పాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు జెల్ల మహేష్ యాదవ్, కంకణాల జ్యోతిబసు,గుండు చంద్రమోళి,అల్లాడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం

**జూలపల్లి,ప్రభాతవార్త:**జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం రోజున పౌర హక్కుల దినోత్సవం తహసిల్దార్ బి.వనజ ఆధ్వ ర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్షత దేవాలయాల్లోకి రానివ్వకపోవడం లాంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సమిష్టిగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ భవాని ప్రసాద్,సర్పంచ్ తొగరు శ్రీనివాస్,వార్డు సభ్యులు,నాయకులు కంకణాల జ్యోతిబస్,పంచాయతీ కార్యదర్శి తీగల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# నీటిపారుదల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి-ప్రభాతవార్త:

ధర్మపురి నియోజకవర్గంలో నీటిపారుదల నిర్వహణ పట్ల ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి నిరక్ష ్యం వహిస్తున్నారని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. ధర్మపురి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి మంగళవారం ఆయన పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఇటీవల లక్ష ్మణ్ కుమార్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై మాట్లాడడం జరిగిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అక్క పెల్లి చెరువు లిఫ్ట్ కోసం రూ .72 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అలాగే చెరువు మరమ్మత్తులు, బ్రిడ్జి నిర్మాణం కోసం మరో 4 కోట్లు మంజూరు చేశామని ప్రస్తుతం పని పూర్తి చేయడంలో ప్రస్తుత పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ప్రాజెక్టు పని పూర్తయితే 8 ఎకరాలకు తాగునీరు అందుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన వీటిపై శ్రద్ధ వహించడం లేదని విమర్శించారు. గోదావరి నది నీరు రైతులకు ఉపయోగపడేలా రూ. 250 కోట్ల నిధులతో 12 లెఫ్ట్ లను ఏర్పాటు చేయగా, ప్రస్తుతం వాటి నిర్వహణ విషయంలో సైతం నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. అంతకుముందు మాత శిశు సంరక్షణ కేంద్రం వద్దకు బిఆర్ఎస్ నాయకులతో వెళ్లి నిరసన కార్యక్రమ నిర్వహించారు. గత బి ఆర్ ఎస్ హయాంలో 8.50 కోట్ల



నిధులతో 50 పడకల మాత శిశు ఆసుపత్రిని నిర్మించి ప్రారంభించినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, ఆస్పత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, అయ్యోరి రాజేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ సంగి సత్తమ్మ, ఇందారపు రామన్న, బండారి రంజిత్, ఒడ్నాల మల్లేశం, అయ్యోరి వేణుగోపాల్, అనంతుల లక్ష్మణ్, కార్తీక్, సుధాకర్, యూనిస్, సంగి శేఖర్, చిలివేరి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

వైకుంఠ (ముక్కోటి) ఏకాదశిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయం, రంగధాములపల్లిలో గోదాదేవి రంగనాథ స్వామి ఆలయం, వెనుగుమట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. పవిత్ర పర్వదినం కావటంతో మంగళవారం వేకువజాము నుండే భక్తులు ఆలయాల వద్ద క్యూలైన్లలో నిలబడి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. గోదా దేవి రంగనాథ స్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం గిరి ప్రదర్శన నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మండల కేంద్రంలోని వాసవి మాతఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా మహిళలు సామూహిక విష్ణుసహస్రనామం, లలితా సహస్రనామం, వాసవి మాత పారాయ్ణణ చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ముక్కోటి దేవతలతో కలిసి భూలోకానికి తరలివచ్చి భక్తులను



కరుణిస్తారని ఉత్తర ద్వారా దర్శనం చేసుకోవడం ద్వారా మోక్షం కలుగుతుందని భక్తులు నమ్ముతారు. పూజా కార్యక్రమాలలో అర్చకులు బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్య చారి, కురుమాచలం శ్రీనివాస్ ఆచార్య, తిరునహరి సత్యనారాయణ చార్యులు కార్యక్రమాలను నిర్వహించారు. సర్పంచులు జెల్ల అఖిల అనిల్, కొలగాని శ్రీలత గంగాచారి, నల్ల నీరజసతీష్ రెడ్డి, ఉపసర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డిలు ఉన్నారు.

## ఘనంగా ధర్మారం చర్చి రీడేడికేషన్

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామంలోని యేసుక్రీస్తు ప్రార్థన మందిరం చర్చి రీడేడికేషన్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించినట్లు రెవరెండ్ అజయ్ కుమార్ ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో చర్చి సభ్యులతో పాటు ధర్మారం, జాబితాపూర్ గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎదుటివారి నమ్మకాలను గౌరవించాలని తెలిపారు. అదేవిధంగా వారి మతాలను పాటిస్తూ ఇతర మతాలను గౌరవించాలని అన్నారు.

## తహశీల్దార్‌కు సర్పంచ్ వినతి

**రామగిరి, ప్రభాతవార్త:** రామగిరి మండలం బేగంపేట పరిసర గ్రామాలకు రాకపోకలకు అనుసంధానం చేసేందుకు పాత రహదారులను గుర్తించి వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సర్పంచ్ మంతెన చంటి విజ్ఞప్తి చేశారు. మంగళవారం తహశీల్దార్ సుమన్‌కు ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. బేగంపేట గ్రామాన్ని పరిసర గ్రామాలకు అనుసంధానించే పాత దారులను గుర్తించి, వాటిని బయటకు తీసి వినియోగంలోకి తీసుకురావాలని, కాలక్రమేణా మూసుకుపోయిన ఈ పాత మార్గాల వల్ల గ్రామ ప్రజలు, రైతులు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, ఈ మార్గాలు తిరిగి అందుబాటులోకి వస్తే వ్యవసాయ పనులు, అత్యవసర సేవలకు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. వినతి అందించిన వారిలో ఉప సర్పంచ్ సందెల రేణుక కుమార్ ఉన్నారు. సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు.

## ప్రశాంతంగా వేడుకలు జరుపుకోండి

### గోదావరిఖని టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.ప్రసాద రావు




**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:** న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని గోదావరిఖని టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.ప్రసాద రావు సూచించారు. నూతన సంవత్సర వేడుకలపై ప్రజలకు తగు సూచనలు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, మైనర్స్ వాహనాలు నడిపి పట్టుబడితే మైనర్లతో పాటు వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ

## ముక్కోటి ఏకాదశి వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్: ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శివకేశవ ఆలయం హరి హర క్షేత్రం లో, శ్రీ సీతా రామాలయం, శ్రీకృష్ణాలయం, మీర్జంపేట రామాలయం, జాఫర్ గన్ పేట రామాలయం, మంగపేట రామాలయం, పెగడపల్లి శ్రీకృష్ణలయం, మోట్లపల్లి శ్రీ గణపతి సుబ్రహ్మణ్య స్వామి సీతారాములయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయమునే న అర్చక పూజారులు ఉత్తర ద్వారం నుండి భక్తులకు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. ఆయా గ్రామాల్లో భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారాలను అర్చక పూజారులు పట్టు వస్త్రాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయాల్లో హరినామస్మరణ గోవింద నామస్మరణ భజనలతో భక్తుల జయజయ నాధాలతో మార్మోగిపోయాయి. ఛ్చరించారు.




## దెబ్బతిన్న రోడ్డు మరమ్మతులను వెంటనే చేపట్టాలి

### - సర్పంచ్ , ఉపసర్పంచ్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండల కేంద్రంలో దెబ్బతిన్న రోడ్డు మరమ్మతులను వెంటనే చేపట్టాలని గొల్లపల్లి సర్పంచ్. నల్ల నీరజసతీష్ రెడ్డి, ఉపసర్పం చ్ గురజాల బుచ్చిరెడ్డి ఆర్ అండ్ బి ఏ ఈ ఆదిత్య కు తెలిపారు. జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారి గొల్లపల్లి మండల కేంద్రంలో ని ప్రభుత్వ ఆసుపత్రి, అంబేద్కర్ చౌరస్తా, వెనుగు మట్ల రోడ్డు వద్ద రోడ్డు చెడిపోవడంతో వాహదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని వెంటనే రోడ్డు మరమ్మతులు చెయ్యాలని ఎఈ అర్ అండ్ బి అధికారి ఆదిత్య కు తెలిపారు. ఏ ఇ తో కలిసి దెబ్బ తిన్న రోడ్లను పరిశీలించారు. వీలైనంత త్వరగా మరమ్మత్తులు చేపిస్తామని ఎఇ అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురిజల బుచ్చిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి స్థానికులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన రాఘవపట్నం గ్రామానికి చెందిన సాతల పోచవ్వ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు రాగవపట్నం, గంగదేవిపల్లి గ్రామ ప్రజలు. దాతల సహకారంతో జమ చేసిన 19 వేల రూపాయలను మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ఆపదలో ఉన్న వారికి అండగా ఉండి ఆర్థిక సహకారం అందించాలన్నారు. దాతలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచులు కాసారపు భవాని అరవింద్ గౌడ్, కోల కాని జలంధర్, ఉప సర్పంచ్ శిరవేణి రవి, మాజీ సర్పంచులు రాగం శంకరయ్య, తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఒడ్నాల అంజయ్య, కాళ్ల రమేష్, మతలాపురం రాయమల్లు, చాతల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్‌ని సన్మానించిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కోరుట్ల మండలం సంగెం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన చీటి స్వరూప వెంకట్రావ్‌ని జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# కన్నుల పండగగా ముక్కోటి ఏకాదశి వేడుకలు...

## ✱క్షేత్రానికి తరలివచ్చిన వేలాది మంది భక్తులు ✱నృసింహాలయంలో భక్తుల సందడి

ధర్మపురి, ప్రభాతవార్త.








ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకల్ని మంగళవారం కన్నుల పండుగగా నిర్వహించగా వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ప్రాతః కాలం నుండే దేవాలయం ముందు భక్తులు దర్శనం కోసం బారులు తీరారు. దేవాలయంలో ప్రాతః కాలం 2.30 గం.కు శ్రీలక్ష్మి సమేత యోగ, ఉగ్ర నరసింహ, శ్రీ వెంకటేశ్వర స్వాముల మూల విరాట్ లకు క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం దేవాలయ ప్రాంగణంలో ముడ్వురు స్వాముల ఉత్సవ మూర్తులను పుష్ప వేదికపై ఆ సీనులను చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందే స్వామివారి దర్శనం కోసం దేవాలయం ముందు నుండి ఇసుక స్తంభం వరకు భక్తులు క్యూలో వేచి ఉన్నారు. ప్రాతఃకాలం 5 00 గం.కు వైకుంఠ ద్వారానికి దర్శన పూజలు నిర్వహించిన అనంతరం ధర్మపురి పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి మహా స్వామిచే వైకుంఠ ద్వారాన్ని తెరవగానే భక్తులు వైకుంఠ ద్వారం గుండా లోనికి వెళ్లి పుష్ప వేదికపై ఉన్న స్వామివార్లను దర్శించుకున్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అ డ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌లు హాజరై పూ జల్లో పాల్గొ న్నారు. భక్తుల దర్శన అనంతరం స్వామి వార్లను ఉత్తర ద్వారం గుండా ఊరేగింపుగా బయటకు తీసుకు వెళ్లి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించగా వేలాదిమంది భక్తులు మరోసారి దర్శించుకున్నారు. అనంతరం ఇసుక స్తంభం వద్ద మంటపంపై స్వామివార్లనుఆసీనులను చేసి మరోమారు పూజలు నిర్వహించారు. పూజల అనంతరం తిరిగి ఉత్సవమూర్తులను ఆలయంలోకి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి రావడంతో క్షేత్రం తోపాటు దేవాలయంలో భక్తుల సందడి కనిపించింది.

# కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జిని జూలై నాటికి పూర్తి చేయాలి

### పెద్దపల్లిలో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జీని జ్యులై నాటికి పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రహరి గోడ, జడ్పి కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. పెద్దపల్లి కూనారం ఆర్ఓబీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండిరగ్ భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఆర్ అండ్ బి అధికారులకు అప్పగించాలని కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికారి కి సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, జ్యులై 2026 నాటికి ఆర్ఓబీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి 2026 నాటికి అండర్ పాస్ నిర్మాణ పనులు రైల్వే శాఖ పూర్తి చేయాలని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించిన సర్వీస్ రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రహరి గోడ నిర్మాణ పనులు పూర్తి చేసి, అవసరమైన ల్యాండ్ స్కేపింగ్ పనులు చేపట్టాలని అన్నారు. అతిథి గృహం వద్ద విఐపి లు బస చేసే సమయంలో భద్రత సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయ సమీపంలో నిర్మిస్తున్న జడ్పీ కార్యాలయం నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, పనులలో వేగం పెంచాలని ఏప్రిల్ 2026 నాటికి జడ్పీ కార్యాలయం అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ఈఈ ఆర్అండ్‌బీ భావ్ సింగ్, తహశీల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;






జగిత్యాల పట్టణ పద్మనాయక కళ్యాణ మంటపం లో పద్మనాయక వెలమ సంక్షేమ మండలి జగిత్యాల వారి ఆధ్వర్యం లో 2026 సంవత్సర నూతన క్యాలండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. జగిత్యాల జిల్లా లో నూతనంగా సర్పంచులు, ఉప సర్పంచ్లుగా ఎన్నికైన వెలమ కులబాందవులను సత్కరించారు. ప్రముఖ విద్యావేత్త , శిశు మందిర్, గోదావరి వ్యాలీ వ్యవస్థాపకులు కాసుగంటి సుధాకర్ రావు గారు అనారోగ్యం తో మరణించగా వారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆయిల్నేని సాగర్ రావు, మాజీ అధ్యక్షులు పురుషోత్తం రావు, ముప్పాళ్ళ రామచందర్ రావు ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్ రావు, కార్యవర్గ సభ్యులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలలో మెనూ కచ్చితంగా పాటించాలి

▸ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

▸వేములవాడ ట్రైబల్ వెల్ఫేర్

గురుకుల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



గురుకులాలలో విద్యార్థులకు మెనూ కచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయం (మానాల)లో ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు, విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యాలయంలో విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండాలని, ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు.

## కన్నుల పండుగగా ముక్కోటి ఏకదాశి..

# ఉత్తర ద్వార దర్శనాలు..

### -పోటెత్తిన భక్తజన సందోహం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లాకే కలియుగ వైకుంఠంగా విరాజిల్లుతున్న హుజురాబాద్ నియోజకవర్గంలోని అపరఅయోధ్యగా పేరుగాంచిన ఇల్లందుకుంట శ్రీ సీతరామచంద్రస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకదశి ఉత్వర ద్వారా దర్శనాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఇల్లందకుంట సీతరామచం ద్రస్వామి దేవస్థానంతో పాటు జమ్మికుంట పట్టణంలోని కలియుగ ప్రత్యేక్ష దైవం శ్రీ వెంకటేశ్వర ఆలయంలో రైల్వేస్టేషన్‌లోని శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయాలకు భక్తులు వేల సంఖ్యలో బారులు తీరారు. మంగళవారం అర్ధరాత్రినుండి సాయంత్రం 6గంటల వరకు ఆలయాలలో భక్తులు బారులు తీరారు. స్త్రీలు, పిల్లలు, పురుషులు, వృద్దులు, మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. ఇల్లందకుంట ఆలయంలో కరీంనగర్ సుడా ఛైర్మన్ కొమిటిరెడ్డి నరేందర్ రెడ్డి దర్శించుకోగా, జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారులు ముక్క శివకుమార్, ముక్క నారయణ, ఓల్లాల బాబిశెట్టి, జమ్మికుంట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణతో పాటు వందలాది ప్రముఖులు శ్రీ మహావిష్ణువును ధర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమీటల ఛైర్మన్‌లు ఇంగిలే రమారావు, ముక్క జితేందర్ గుప్తా, ఆలయాల ధర్మకర్తలు ఆలయాలను భక్తుల సౌకర్యార్థం సప్తవర్ణాల పుష్పాలతో దేదివ్యమానంగా అలంకరించారు. ఎక్కడ చూసిన శ్రీ మహావిష్ణువు నామస్మరణతో మారుమ్రోగిపోయాయి. అనేక ప్రాంతాల నుండి భక్తులు చల్లగా వీస్తున్న ఈదురుగాలుల లెక్కచేయకుండా ఆలయాల ముందు బారులు తీరారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జమ్మికుంట, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేసారు.

## మెడికవర్ హాస్పిటల్ లో సికిల్ సెల్ వ్యాధికి నిర్వహించిన శస్త్ర చికిత్స విజయవంతం

ప్రభాతవార్త సుబేదారి

:మెడికవర్ హాస్పిటల్ వరంగల్ వైద్యులు సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న 16 ఏళ్ల బాలుడిలో ఏర్పడిన అత్యంత అరుదైన మరియు ప్రాణాపాయకరమైన ఆక్యూట్ హెపాటిక్ సీక్వెస్ట్రేషన్ అనే లివర్ సమస్యను విజయవంతంగా నిర్వహించి రోగి ప్రాణాలను కాపాడారు.రోగి ఆసుపత్రికి చేరుకునే సమయానికి తీవ్రమైన జ్వరం, అధిక బలహీనత, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన పసుపు (జాండిస్) మరియు కాలేయం ప్లీహాల అసాధారణంగా పెరగడం వంటి తీవ్రమైన లక్షణాలతో అత్యంత సంక్షోభ స్థితిలో ఉన్నాడు. ప్రాథమిక పరీక్షల్లో తీవ్రమైన రక్తహీనత, కాలేయ పనితీరులో లోపం మరియు బహుఅవయవాలపై ఒత్తిడి ఉన్నట్లు గుర్తించారు.సమగ్ర వైద్య పరీక్షలు మరియు వివిధ విభాగాల వైద్యుల సమన్వయంతో చేసిన పరిశీలన అనంతరం, సికిల్ సెల్ వ్యాధిలో అరుదుగా కనిపించే ఆక్యూట్ హెపాటిక్ సీక్వెస్ట్రేషన్ అని నిర్ధారణ చేశారు. ఈ పరిస్థితిలో వంకరగా మారిన ఎర్ర రక్తకణాలు కాలేయంలో చిక్కుకుపోయి, కాలేయం అకస్మాత్తుగా పెద్దదవడం, హిమోగ్లోబిన్ స్థాయి వేగంగా



పడిపోవడం వంటి ప్రాణాపాయ సమస్యలు తలెత్తుతాయి.ఈ అత్యంత క్లిష్టమైన కేసును డా. వెంకటేశ్వర రావు, కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ నేతృత్వంలో, క్రిటికల్ కేర్, హీమటాలజీ మరియు ఇంటర్నల్ మెడిసిన్ విభాగాల వైద్య బృందాల సమిష్టి సహకారంతో సమర్థవంతంగా నిర్వహించారు. సమయోచితమైన చికిత్స, నిరంతర పర్యవేక్షణ మరియు ఆధునిక వైద్య సదుపాయాల ద్వారా రోగి పరిస్థితి క్రమంగా మెరుగుపడి ప్రస్తుతం ఆరోగ్యంగా కోలుకుంటున్నాడు.

## వ్యక్తిపై దాడి చేసిన ఐదుగురి నిందితుల అరెస్టు

డిసెంబర్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:స్థానిక హనుమకొండ లోని అశోక హోటల్ లో వ్యాలెట్ పార్కింగ్ లో పని చేస్తున్న శ్యామ్ అనే వ్యక్తి ఈనెల 23 వ తారీకు రాత్రి 11 గంటలకి తన డ్యూటీ అయిపోయిన తర్వాత ఇంటికి వెళ్తుండగా రాగన్న దర్వాజా దగ్గర అర్ధ రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు శ్యామ్ పై దాడి చేయడంతో అతనికి తీవ్ర గాయాలు కాగా అతనిని హాస్పిటల్లో చేర్పించగా అతను సీరియస్ గా ఉన్నాడని డాక్టర్లు చెప్పినారు. వెంటనే శ్యామ్ భార్య మీనా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి 48 గంటల్లో నిందితులను గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని హనుమకొండ సి ఐ మచ్చ శివకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హత్య ప్రయత్నం కేసులో మంగళవారం వారిని రిమాండ్ కి తరలించడం జరిగింది అని అన్నారు. అరెస్ట్ అయిన నిందితులలో సంపతీ రాహుల్,




వర్షిత్, పున్నం చందు, అన్వేష్ రెడ్డి మరియు ప్రణయ్ లు ఉన్నారు అని అన్నారు. అరవింద్ అనే వ్యక్తి పరారిలో ఉన్నాడని సి ఐ తెలిపారు. నిందితులను గుర్తించి అరెస్టు చేసిన ఎస్ఐ కిషోర్ మరియు క్రైమ్ టీం రావుఫ్, తిరువర్ధన్ లను అభినందించారు.

## నూతర సంవత్సర వేడుకలు సురక్షిత ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

ధర్మసాగర్ డిసెంబర్ 30 (ప్రభాతవార్త )



:నూతన సంవత్సర వేడుకలు సురక్షి తంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎవరిని కించపరిచేవిగా ఇబ్బందులకు గురిచేసేవిగా ఉండరాదని ధర్మసాగర్ సిఐ కే శ్రీధర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. రాదారులపై వేడుకల పేరుతో కేక్ కట్చేయడం, యువత మద్యంసేవించి బైక్ పై విన్యాసాలు చేయడం చేయరాదని అలా చేసినవారు పోలీసుల దృష్టికి వస్తే కేసులు నమోదుచేయడం జరుగుత ుందని అన్నారు. హోటల్స్, రెస్టారెంట్లలో జరిగే సంబరాలపై పోలీసులు ప్రత్యేక నిఘాఉంచుతారని డ్రగ్స్, ఇతర నిషేదిత పదార్థాలు వాడిన,సరఫరా చేసిన నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే జరిమానాతో పాటు లైసెన్స్ కూడ రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ర్యాష్ డ్రైవింగ్, అతివేగం, సైలన్సర్ కఠోర శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయరాదని, అలాగే మహిళల పట్లకూడ అసభ్యకరంగా ప్రవర్తించరాదని అన్నారు. అన్నారు. అత్యవసర సమయంలో పోలీసుల సహాయం కోసం 100 కాల్ చేయాలని సూచించారు.

## వెల్జీపూర్ లోపౌర హక్కుల దినం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త




మండలములోని వెల్జీపూర్ గ్రామములో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శశికుమార్, విపివో రమణారెడ్డి,జిపివో రమేష్,వార్డు సభ్యులు శ్రీనివాస్,వేణు,ముత్తవ్వ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలో నూతనంగా ఎన్నికైన గాలిపెల్లి గ్రామ సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డిని మరియు పొత్తూరు గ్రామ సర్పంచ్ భర్త శ్రీనివాస్ నుమంగళవారం పలువురు నాయకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్,పాక్స్ మాజీ చైర్మన్ గొడుగు తిరుపతి,గ్రంథాలయ మాజీ డైరెక్టర్ మల్లెంకి శ్రీనివాస్,పొత్తూరు మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్,ప్రశాంత్ రెడ్డి ఉన్నారు.

## స్కాలర్‌షిప్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: ప్రి పోస్టమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రి, పోస్ట మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు, తదితర అంశాలపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జిల్లా అధికారులతో అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రీ మెట్రిక్, పోస్ట మెట్రిక్ స్కాలర్ షిప్ దరఖాస్తులు లక్ష ్యం మేరకు పూర్తి చేయాలని సూచించారు .అర్హులైన విద్యార్థులు అందరూ ప్రి, పోస్ట మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకునేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అన్నారు. స్కాలర్షిప్ నమోదు కోసం ఎవరికైనా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేకుంటే వాటిని వెంటనే సంబంధిత విద్యార్థికి అందించే బాధ్యత సంబంధిత తహసీల్దార్ చూసుకోవాలని స్పష్టం చేశారు. అర్హులైన అందరు విద్యార్థులు పోస్ట ,ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కోసం నమోదు అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, డీఈఓ వినోద్ కుమార్, డీఎస్సీడీఓ రవీందర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ భారతి, ఎల్డీఎం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు

## ది గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ..కలెక్టర్ స్నేహ శబరీష్

ప్రభాతవార్త సుబేదారి:



మంగళవారం రోజు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో ది గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క 2026 సంవత్సర క్యాలెండర్ , డైరీ ని హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ గాయత్రి బ్యాంక్ మల్టీ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ గా అవతరించి 70కి పైగా బ్రాంచ్ లతో తెలుగు రాష్ట్రాల్లో ప్రగతి పథంలో దూసుకెళ్తోంది అన్నారు ఈ కార్యక్రమంలో గాయత్రి బ్యాంక్ వరంగల్ ఏరియా బిజినెస్ మేనేజర్ జాటోత్ కృష్ణ హనుమకొండ బ్రాంచ్ మేనేజర్ సందీప్ తో పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

## నేడే వీరభద్రుని హుండీ లెక్కింపు

భీమదేవరపల్లి: డిసెంబర్ 30 (ప్రభాత వార్త)

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొత్తకొండ వీరభద్రస్వామి హుండీ బుధవారం లెక్కింపు చేయనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పి కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఉత్సవంతులు పాల్గొనాలని కోరారు.

## బాలల సంరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చెపిస్తే క్రిమినల్ కేసులు తప్పవు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: బాలల సంరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలనీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపెల్లి చందన అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే కలసి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపెల్లి చందన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంపై వివిధ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మాట్లాడుతూ జిల్లాలో జనవరి 1 వతేది నుండి 31వ తేదీ వరకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష ్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపెల్లి చందన అన్నారు . చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చేయించడం,పనులలో పెట్టుకోవడం నేరమని,అలా చేస్తే సంబంధిత యజమానులపై క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థపై ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానంను కఠినంగా అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే బాలల రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు.అదేవిధంగా రానున్న రోజుల్లో మళ్లీ ఈ పిల్లలు బాల కార్మికులుగా మారకుండా వారికి పునరావాస కార్యక్రమాలు చేపట విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన బాధ్యత వివిధ శాఖల అధికారులపై వుందని, బాల కార్మిక రహిత సమాజమే మనందరి లక్ష ్యం పనిచేయాలని తెలియజేసారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని, బాల కార్మికులపై ఫిర్యాదులు అందిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ కార్యక్రమానికి అదనపు ఎస్పీ చంద్రయ్య ఆధ్వర్యంలో జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ డివిజన్ లలో ఎస్.ఐ స్థాయి అధికారి వివిధ శాఖల అధికారులతో రెండు టీమ్ లు ఏర్పాటు చేసి జిల్లాలో పిల్లలతో పనిచేసే పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి తిరిగి వారిని పాఠశాలకు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిడబ్ల్యుఓ లక్ష్మీ ్మరాజాం , సి డబ్ల్యూ సి చైర్పర్సన్ అంజయ్య, ఎస్.ఐ లు,వివిధ శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సమిష్టి కృషితో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన

**జిల్లాలో పారిశ్రామిక, పని ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్**

**సమన్వయ సమావేశంలో సిపి సన్ ప్రీత్ సింగ్**

వరంగల్ క్రైం డిసెంబర్ 30 ప్రభాతవార్త

ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యమని కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు, ఆపరేషన్ స్మైల్ 12 లో భాగంగా మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాల అధికారులు పోలీసులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం అదనపు డీసీపీ ఎన్ రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు నిబంధనల ప్రకారం జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో,



షాపుల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్, చైల్డ్ హెల్ప్ లైన్, స్కోప్, షేర్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. గత ఆపరేషన్ స్మైల్ ముష్కాన్ కార్యక్రమం ద్వారా 339 బాలలను రెస్క్యూ చేసామని, 26 ఎఫ్ఐఆర్ లు, 160 ఐఆర్ లు నమోదు చేశామని అన్నారు.పద్నాలుగు సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని, పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేయాలని అన్నారు. రోజు వారీ నివేదికలు కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో సేకరించి నివేదికలు అందజేయాలని అన్నారు, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వినోద, ఎన్సిఎల్పి డైరెక్టర్ బుర్ర అశోక్ కుమార్, బాలల సంక్షేమ సమితి ఛైర్పర్సన్ లు ఉప్పలయ్య, వసుధ, సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారులు ఎస్ ప్రవీణ్ కుమార్, ఎల్ రవికాంత్, ఉమా, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్స్ ఎస్ భాస్కర్, కల్పన, రవికుమార్ ఎ.హెచ్.టి.యు ఎస్ఐ సుధాకర్, భాగ్యలక్ష్మి ృ డబ్ల్యూ.ఎ.ఎస్.ఐ సముద్దీన్ హెచ్సి పీసీ శ్రీనివాస్, రాములు, బత్తుల కరుణ, ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, మై ఛాయిస్ ఫౌండేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ జన్ను క్రాంతి, షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బి జమున, పోలీస్ సిబ్బంది, కార్మిక శాఖ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;





జగిత్యాల జిల్లా రియల్ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి 2026 నూతన సంవత్సర క్యాలండర్ ను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడువాల లక్ష ్మణ్ నాయకులు దుమాల రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఎం డి జమాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుమాల తిరుపతి కోశాధికారి చంద్రశేఖర్ సహాయ కార్యదర్శి కొంక సత్యం డైరెక్టర్లు సలాం, చిట్యాల గంగజాం, జూపల్లి ప్రతాప్, మోయిద్ ,గుర్రం చందన్ కుమార్,బొల్లంపల్లి సంపత్ కుమార్, మాజీ ఎంపీపీ మహేష్, కండ్లపల్లి సర్పంచ్ బాలే గంగారాం,మాజీ సర్పంచ్ చందా శేఖర్,వంజరిపల్లి సర్పంచ్ గంగామల్లయ్య , తధితరులు పాల్గొన్నారు.

## బుధవారంపేటలో పౌరహక్కుల దినోత్సవం

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం బుధవారంపేటలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రవి శంకర్ మాట్లాడుతూ దళితుల పట్ల ఎవరూ వివక్ష చూపిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంటరానితనం నిర్మూలించడం మనందరి బాధ్యత అన్నారు. కుల మత బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలన్నారు. రెండు గ్లాసుల విధానానికి స్వస్తి పలకాలన్నారు. కుల మతాలను ప్రేరేపించిన వారిపై చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్, ఉప సర్పంచ్ బుద్ధార్తి విజయ బుచ్చన్న, జునియర్ అసిస్టెంట్ యశ్వంత్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, జిపిఓ రాజేష్, పంచాయతీ కార్యదర్శి రాకేష్ తదితరులు ఉన్నారు.

## ఎరువుల విక్రయాల్లో పారదర్శకత పాటించాలి

**జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు**

**కాటారంలో ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ**

కాటారం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



ఎరువుల విక్రయాల్లో పారదర్శకతను పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు అన్నారు మంగళవారం కాటారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయనతో పాటు మహాదేవపూర్ ఏడీఏ శ్రీపాల్ కలిసి కాటారం మండలంలోని వివిధ ఎరువుల డీలర్ అవుట్లెట్లను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా డీలర్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను ఫైవ్స్ యాప్ ద్వారా ధృవీకరించారు. స్టాక్ రిజిస్టర్లు, విక్రయ వివరాలు, బిల్లింగ్ ప్రక్రియలను పరిశీలించి, ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని డీలర్లకు సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మేరకు యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఎరువుల అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల వ్యవసాయ అధికారిణి పూర్ణిమ, సంబంధిత వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## అట్రాసిటీ కేసులు వేగంగా పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా షెడ్యూల్డు కులముల అభివృద్ధి శాఖ,ఆధ్వర్యములో 2025 డిసెంబర్ 30 తేదీన జిల్లా అదనపు కలెక్టర్,అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింట్ కమిటి మీటింగ్ నిర్వహించారు ఈ సమావేశము లో ఎస్.సి./ఎస్.టి. అట్రాసిటి కేసులను జాప్యము లేకుండా త్వరగా పరిష్కరించి, బాదితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎ.స్. లత సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎస్.సి./ఎస్.టి. అట్రాసిటి కేసుల నమోదు, ఆయా కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలు బాధితులకు అందించవలసిన లబ్ది పై కమిటి సభ్యులు చర్చించడం జరిగింది.ముఖ్యంగా జిల్లాలో వివిధ స్థాయిలలో పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,పెండింగులో ఉన్న 227 అట్రాసిటి బాధిత కుటుంబాలకు రూ. 1,79,3700 రూపాయలు మంజూరి మంజూరు చేయడం జరిగిందని , పెండింగ్ లో ఉన్నటువంటి 166 కుటుంబాలకు కూడా ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాగానే మంజూరు చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎ.స్. లత కమిటి సభ్యులకు తెలిపారు. ప్రతి నెల నిర్వహించే సివిల్ రైట్స్ డే లను ఎస్ సి ఎస్సీ/ఎస్టి ల కాలనీలలో కాకుండా గ్రామపంచాయతి ఆవరణలో నిర్వహించాలని కమిటి సభ్యులు కోరారు.ఈ సమావేశంలో చర్చించిన అంశములను మినిట్స్ రూపములో కమిటి సభ్యులకు, సమావేశంలో పాల్గొన్న అధికారులకు అందిస్తామని జిల్లా ఎస్.సి. అభివృద్ధి శాఖ అధికారి కె.రాజ్ కుమార్ తెలిపారు.ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో, కోరుట్ల ఆర్డీవో, జగిత్యాల డి.ఎస్.పి, మెట్పల్లి డి.ఎస్.పి , జిల్లా సీఈఓ జెడ్పి మధుసూదన్ , ఎస్.సి. అభివృద్ధి శాఖ అధికారి కె.రాజ్ కుమార్ ,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.సి. కార్పోరేషన్ డా. ఎస్. కిషోర్ , జగిత్యాల అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ అండ్ సర్వే కిషన్ ప్రసాద్ , జగిత్యాల డి ఎం, హెచ్ ఓ ఎస్సీ / ఎస్.టి. అట్రాసిటి కమిటి సభ్యులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో ఆనందంగా వేడుకలు జరుపుకోవాలి

**పెద్దపల్లి రూరల్ ఎస్ఐ బుద్ధె మల్లేష్**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ప్రశాంత వాతావరణంలో ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని పెద్దపల్లి రూరల్ ఎస్ఐ బుద్ధె మల్లేష్ ప్రజలకు సూచించారు. డిసెంబర్ 31న రాత్రి 10గంటల నుంచి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి రోడ్డుపైకి వాహనంతో వస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రమాదాల నివారణ, అక్రమ సిట్టింగులు, బహిరంగంగా మద్యం సేవించడం, గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధించడం వంటి సంఘటనలను అరికట్టేందుకు పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని హెచ్చరించారు. సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు పొందాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.